## అధ్యాయము 15

# దేహ స్రావము చేత కలిగిన అపవిత్రత

అపవిత్రత యొక్క సమస్యతో వ్యవహరించు గ్రంథము యొక్క భాగమును లేవీయకాండము 15 ముగిస్తుంది. అధ్యాయము 11 పవిత్ర అపవిత్ర జీవులను నిర్వచించినది (మరిముఖ్యముగా ఇశ్రాయేలీయుల చేత భుజింపగల జీవులు, భుజింపలేని జీవులకు సంబంధించినది). అధ్యాయము 12 శిశు జననము వలన ఒక స్త్రీ యొక్క అపవిత్రత గూర్చి చెప్తుంది. అధ్యాయాలు 13 మరియు 14 "కుష్ఠు" (ఒక చర్మ వ్యాధి లేక ఒక చర్మ వ్యాధి వలె కనబడు ఏదైనా) మానవులకు, వస్త్రములకు, లేక ఇళ్లకు సోకినప్పుడు ఏమి చేయాలి అనేది క్రమబద్ధీకరించబడినది. అధ్యాయము 15 పురుషులు స్త్రీలు ఇరువురి యొక్క లైంగిక విధులకు సంబంధించిన విధులను కలిగియుంటుంది - వారి లైంగిక అవయవాల నుండి దేహ స్రావముల వలన కలిగిన అపవిత్రత, అలాగే ఆచార పవిత్రత సమకూర్చు పద్ధతి. అధ్యాయము ఐదు భాగాలుగా విభజించబడవచ్చు: (1) 1 నుండి 15 వచనములు ఒక పురుషుని యొక్క *అసహజ* స్రావములకు సంబంధించినది. (2) వచనములు 16 మరియు 17 ఒక పురుషుని యొక్క *సహజ* స్రావము సంబంధించినది. (3) వచనము 18 లైంగిక సంబంధములలో ఒక స్త్రీతో పురుషుని యొక్క స్రావము వారిద్దరిని అపవిత్రులను చేస్తుంది అని చెప్పుచున్నది. అప్పుడు వచనము 19 నుండి 30 వరకు ఒక స్త్రీలో అసహజ మరియు సహజ స్రావములతో వ్యవహరిస్తుంది, గాని పురుషునికి సంబంధించిన పూర్వ సూచనల క్రమము మార్చబడినది: (4) వచనములు 19 నుండి 24 ఒక స్త్రీ యొక్క *సహజ* దేహ స్రావము గూర్చి ఏమి చేయాలి అనేదాని గూర్చి మాట్లాడును, మరియు (5) వచనములు 25 నుండి 30 ఒక *అసహజ* స్రావము గూర్చి ఆమె ఏమి చేయాలి అనేది చెప్తుంది. అధ్యాయము యొక్క చివరి మూడు వచనములు దానియొక్క అంశాలను సంగ్రహిస్తాయి.

ఒక chiasm నుండి అధ్యాయము యొక్క ఐదు భాగాలు:[1]

A1: ఒక పురుషుని యొక్క అసహజ, దీర్ఘ - కాలిక స్రావము (15:1-15)
B1: ఒక పురుషుని యొక్క సహజ, తక్కువ - కాల స్రావము (15:16, 17)
C: లైంగిక సంబంధములో చేరియున్న ఒక పురుషుడు ఒక స్త్రీ (15:18)
B2: ఒక స్త్రీ యొక్క సహజ, తక్కువ - కాల స్రావము (15:19-24)
A2: ఒక స్త్రీ యొక్క అసహజ, దీర్ఘ - కాలిక స్రావము (15:25-30)

ఈ నిర్మాణము లింగాల మధ్య దేహ స్రావముల ఫలితంగా వచ్చు "అపవిత్రత" సంబంధించి సమానత్వమును సూచిస్తుంది. పురుషులు స్త్రీలు ఈ స్రావములకు అనగా, సహజ అసహజ రెండింటికి సమర్థులు; దేవుని ప్రజల కొరకు, ఇవి అన్నియు అపవిత్రతకు ఆధారము. రెండు లింగాల స్రావములు ఒకేరకమైన సమస్యను కలిగిస్తాయి, అలాగే రెండు లింగాలకు ఇవ్వబడిన పరిహారం కూడ ఒకటే, అసహజ స్రావములు స్పష్టపరచబడినప్పుడు చేయవలసిన అర్పణలు కూడ ఒకటే.

ఒక chiasm యొక్క నిర్మాణము దాని కేంద్రీయ అంశము అత్యంత ప్రాముఖ్యముగా సూచిస్తుంది. ఈ సందర్భములో, పురుషునికి స్త్రీకి సంబంధించిన ఒక వచనము, ఒక భర్త అతని భార్య మధ్య సహజమైన లైంగిక సంబంధము గూర్చిన, నిర్మాణము యొక్క కేంద్రము. సూచన ఏదనగా దేవుడు ఒక పురుషుడు మరియు అతని భార్యకు మధ్య లైంగిక సంబంధమును మానవ జీవితం యొక్క ఒక ప్రత్యేకమైన భాగముగా గుర్తించాడు.

## ఒక పురుషుని యొక్క అపవిత్రత (15:1-18)

### ఒక పురుషుని యొక్క అసహజ స్రావం చేత కలిగిన అపవిత్రత (15:1-12)

**[1]మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను [2]మీరు
ఇశ్రాయేలీయులతో ఇట్లనుడి ఒకని దేహమందు స్రావమున్నయెడల ఆ స్రావమువలన
వాడు అపవిత్రుడగును. [3]వాని స్రావము కారినను కారక పోయినను ఆ దేహస్థితినిబట్టి
వాడు అపవిత్రుడగును. ఆ స్రావముగలవాడు పండుకొను ప్రతి పరుపు అప విత్రము;
[4-5]వాడు కూర్చుండు ప్రతి వస్తువు అపవిత్రము. వాని పరుపును ముట్టువాడు తన
బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును.
[6]అట్టివాడు దేనిమీద కూర్చుండునో దాని మీద కూర్చుండువాడు తన బట్టలు ఉదుకుకొని
నీళ్లతో స్నానముచేసి సాయం కాలమువరకు అపవిత్రుడై యుండును. [7]స్రావముగల వాని
దేహమును ముట్టువాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయం
కాలమువరకు అపవిత్రుడై యుండును. [8]స్రావముగల వాడు పవిత్రునిమీద
ఉమ్మివేసినయెడల వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి
సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. [9]స్రావముగలవాడు కూర్చుండు ప్రతి
పల్లము అపవిత్రము. [10]వాని క్రిందనుండిన యే వస్తువునైనను ముట్టు ప్రతివాడు**

**సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. వాటిని మోయువాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. [11]స్రావముగలవాడు నీళ్లతో చేతులు కడుగుకొనకయే ఎవని ముట్టునోవాడు తన బట్టలు ఉదుకుకొని స్నానముచేసి సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. [12]స్రావము గలవాడు ముట్టుకొనిన మంటిపాత్రను పగలగొట్టవలెను, ప్రతి చెక్క పాత్రను నీళ్లతో కడుగవలెను.**

అపవిత్రత గూర్చిన సూచనలు కొంత కాలము నుండి జరుగుచున్న ఒక పురుషుని యొక్క అసహజ స్రావములతో వ్యవహరించుట చేత ఆరంభమవుతాయి.

**వచనములు 1-3.** విధుల యొక్క ప్రకటన ఆజ్ఞలు ఎవరు ఇచ్చారు అనే ప్రకటనకు ముందుగా అనుసరించబడినది: **యెహోవా**. అవి ఎవరికి చెప్పబడినవో కూడ చెప్పుచున్నది: **మోషేకు అహరోనుకు**, ఈ ఆజ్ఞలు బోధించుట కొరకు. చివరిగా, ఆజ్ఞలు ఎందుకొరకు ఇవ్వబడినవి అనే ఉద్దేశము కొరకు చదివేవానికి చెప్పబడినది: అందువలన మోషే అహరోను, వారికి ఈ విధులు బోధించుటకు **ఇశ్రాయేలీయుల కుమారులతో మాటలాడవచ్చు** (10:10 చూడుము).

*అపవిత్రత నిర్వచించబడినది.* తరువాత, గ్రంథము యొక్క ఈ భాగములో అంశమును ఉంచుటకు, వాక్యము యొక్క పాఠ్యాంశము ఒక పురుషుని యొక్క **దేహమందు స్రావము అతనిని అపవిత్రము** చేస్తుంది అని నిర్వచించబడినది. ఈ అధ్యాయములో "దేహము" (בָּשָׂר, *బసర్,* అక్షరాల, "శరీరము") "అనేది [లైంగిక] అవయువాలకు ఒక సభ్యోక్తి ([చుడండి] ఆది. 17:14; యెహె. 23:20, అక్కడ అదే హెబ్రీ పదము వాడబడినది)."[2] "దేహము" నుండి ఈ "స్రావము" యొక్క గుణము నిర్వచించబడలేదు, కేవలం అది అవిచ్ఛినంగా **స్రవించ**[3] వచ్చు అని చెప్తుంది: కొన్నిసార్లు పురుషుని యొక్క శరీరము దానిని స్రవించుటకు అనుమతించును, మరియు కొన్నిసార్లు అది స్రావమును అడ్డుకొంటుంది. ఈ "స్రావము" ఏమిటి? అది ఒక అసహజమైనదని స్పష్టముగా కనబడుచున్నది; ఎందుకంటె సహజమైనది ఈ అధ్యాయములో తరువాత చెప్పబడినది; కాని అది ఏమిటి అనేది అనిశ్చయం. కొందరు దానిని ఒక తెల్లని ద్రవము ఉత్పత్తి చేయు ఒకరకమైన గనేరియాగా చూచుదురు.[4] అలాగే అది అసహజంగా కనబడినప్పటికీ, ఒక డయేరియా విషయముగా కూడ అర్థం చేసికొన బడినది.[5] ఖచ్చితంగా తెలిసిన ఒకే ఒక విషయం అది ఒక రకమైన ద్రవము యొక్క స్రావము. అది బహుశా కేవలం పురుషులకే సోకి, అసహజంగా ఉండి, కొంతకాలము కొనసాగవచ్చు.

**వచనములు 4-12.** *అపవిత్రత యొక్క పరిణామాలు.* ఒక పురుషుని అపవిత్రము చేసిన "స్రావము" నిర్వచించిన తరువాత, యెహోవా ఆ అపవిత్రత యొక్క పరిణామాలను వర్ణించాడు. అపవిత్రమైన పురుషుడు ఏవిధముగానైన ముట్టిన దాదాపు సమస్తము - అది మానవుడు లేక జీవంలేనిదైన - అపవిత్రంగా మారి మరియు శుద్ధీకరణ అవసరం. వాక్యము అపవిత్రుడైనవాడు **పరుపు** (15:4, 5) లేక ఒక **పల్లము** (15:9) వంటి దానిపై పడుకొని లేక కూర్చుండిన, **అపవిత్రముగా** మారుతుంది. అందువలన, దానిపై కూర్చుండిన, పడుకొనిన, లేక అతడు కూర్చిండిన దానిని

పట్టుకొనిన లేక ఒరిగియున్న ఎవడైన **అపవిత్రుడగును** (15:4-6, 10). ఇంకా, **స్రావముగల** వానిని ముట్టినవాడు ఎవడైన **అపవిత్రుడగును** (15:7). ఒకవేళ అతడు ఎవనిమీదనైన ఉమ్మివేసిన లేక దేనినైన ముట్టిన (మొదట **నీళ్లతో అతని చేతులను కడుగుకొనక**), ఆ వ్యక్తి లేక వస్తువు కూడ అపవిత్రమగును (15:8, 11). అయితే, పురుషుని యొక్క "స్రావము" తో జతచేయబడియున్న అపవిత్రత సులువుగా తొలగించబడుతుంది. అపవిత్రుడైనవాడు కేవలం **తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడైయుండును** (15:4-8, 10, 11).

వచనము 12 బహుశా ముందు వచనాలలో శుభ్రము జరిగిన పాత్రలను గూర్చి చెప్తుంది. అపవిత్రుడైనవాడు శుభ్రపరచిన **మంటిపాత్రలను పగులగొట్టవలెను** (6:28; 11:33 చూడుము). పాత్ర తయారుచేయబడిన సురంధ్ర పదార్థము వలన అపవిత్రత కడుగుట వలన తొలగించబడదు అనే ఆలోచన. అయితే, చెక్కపాత్రలు **కడుగబడి** శుభ్రపరచబడి, మరల అదే పనికి వాడవచ్చు.

## అసహజ స్రావముతో నున్న పురుషుని

## యొక్క శుద్ధీకరణ (15:13-15)

**[13]స్రావముగలవాడు తన స్రావమునుండి పవిత్రత పొందునప్పుడు, తన పవిత్రత విషయమై యేడు దినములు లెక్కించుకొని తన బట్టలు ఉదుకు కొని పారు నీటితో ఒడలును కడుగుకొని పవిత్రుడగును. [14]ఎనిమిదవనాడు రెండు తెల్ల గువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను తీసికొని ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దకు వచ్చి యెహోవా సన్నిధిని వాటిని యాజకుని కప్పగింపవలెను. [15]యాజకుడు వాటిలో ఒకదానిని పాపపరిహారార్థబలిగాను ఒకదానిని దహన బలిగాను అర్పింపవలెను. అట్లు యాజకుడు వాని స్రావము విషయములో యెహోవా సన్నిధిని వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను.**

లేవీయకాండము 15:1-12 అడపాదడపా స్రావముతో అపవిత్రుడైన వానితో అపవిత్రముగా మారిన మరియొక వ్యక్తి ఎలా పవిత్రునిగా మారవచ్చో వివరించినది. స్రావము నుండి "పవిత్రుడైనవాడు" అతనికొరకు అతడు ఏమి చేయాలి అనే ప్రశ్న ఈ వాక్యములో చర్చించబడినది.

**వచనములు 13-15.** స్రావముగలవాడు ఒక ఆచారబద్ధమైన శుభ్ర స్థితికి తిరిగి వచ్చుటకు ఏమి చేయబడాలి అనేదానిని గూర్చి దేవుడు సూచనలు ఇచ్చాడు. మూడు దశలు ఉన్నవి.

మొదట, అతడు **స్రావమునుండి పవిత్రత** పొందాలి (15:13). మరియొక మాటలలో, అతని "స్రావము" ఆగాలి లేక స్వస్థపరచబడాలి.

రెండవది, అతడు **తన పవిత్రత విషయమై ఏడు దినములు లెక్కించుకోవాలి** - బహుశ స్రావము ఖచ్చితముగా, నిజానికి ఆగిపోయింది అనుటకు. ఆ సమయము చివరన, అతడు **తన బట్టలు ఉదుకుకొని పారు నీటితో ఒడలును కడుగుకొని పవిత్రుడగును** (15:13).

మూడవది, అతని పవిత్ర స్థితిపై యెహోవా ఆశీర్వాదములు అడుగుట కొరకు, అతడు రెండు పక్షులను **ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్దకు వచ్చి యెహోవా సన్నిధిని** అప్పగించాలి (15:14). ఒకటి **పాపపరిహారార్థబలిగాను** మరియొకటి **దహనబలిగాను** పనిచేస్తుంది. పాపపరిహారార్థబలి ద్వారా, అతడు ఆచార పవిత్రత కోరతాడు; దహనబలితో, అతడు అతని స్వస్థత కొరకు కృతజ్ఞత వ్యక్తీకరించి యెహోవాకు తననుతాను మరల అప్పగించుకోవాలనే అతని కోరికను సూచిస్తుంది. ఈ అర్పణలు పూర్తిచేయుట చేత, యాజకుడు అతని కొరకు **యెహోవా సన్నిధిని ప్రాయశ్చిత్తము** చేస్తాడు (15:15). దేహ స్రావమునకు జతకలిగియున్న పవిత్రత తొలగించబడవచ్చు, మరియు అతడు (అలాగే పాళెము) మరల పవిత్రపరచడాలి.

ఈ దశలు ఒక నయము చేయబడిన కుష్ఠువాడు అధ్యాయము 14 ప్రకారము చేయవలసిన దశలకు సమానము. ఈ రెండింటికి మధ్య ఒక వ్యత్యాసము కుష్ఠు కలిగిన లేక అంటువ్యాధియైన చర్మ సమస్య ఒక వ్యక్తి యొక్క పునర్నియామకం ఒక అపరాధ పరిహారార్థ (పరిహారం) బలి అవసరము (14:12, 21); అసహజమైన దేహ స్రావము కలిగిన ఒక వ్యక్తికి అవసరం లేదు. మరియొకటి నయముచేయబడిన కుష్ఠువాడు ఒకవేళ బీదవాడైతే రెండు గొర్రెలకు బదులుగా రెండు పక్షులు అర్పించాడు (14:22); ఒక వ్యక్తి అసహజమైన స్రావం నుండి స్వస్థపరచబడిన సందర్భములో, చెప్పబడిన ఒకేఒక అర్పణ రెండు పక్షులు (15:14, 15). ఈ సూచనలు, యెహోవా దృష్టిలో, ఒక దేహ స్రావము "కుష్ఠు" అంత తీవ్రమైన సమస్య కాదనే చిత్రమును ప్రోత్సహిస్తాయి.

## ఒక పురుషుని యొక్క సాధారణ స్రావము చేత కలిగిన అపవిత్రత (15:16-18)

**16 ఒకనికి వీర్యస్ఖలనమైనయెడల వాడు సర్వాంగ స్నానము చేసికొని సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. 17 ఏ బట్టమీదను ఏ తోలుమీదను వీర్యస్ఖలనమగునో ఆ బట్టయు ఆ తోలును నీళ్లతో ఉదుకబడి సాయంకాలము వరకు అపవిత్రమై యుండును. 18 వీర్యస్ఖలనమగునట్లు స్త్రీ పురుషులు శయనించినయెడల వారిద్దరు నీళ్లతో స్నానము చేసి సాయంకాలమువరకు అపవిత్రులై యుందురు.**

రెండవ రకమైన ఒక అపవిత్రత ఒక పురుషుని యొక్క శరీరము నుండి కలిగిన ఒక సాధారణ స్రావము వలన జరిగినది.

**వచనములు 16, 17.** మొదటి రకమైన అపవిత్రత ఒక పురుషుని యొక్క **వీర్యస్ఖలనము** లైంగిక సంబంధము లేకుండ ఒక స్ఖలనం - బహుశ నిద్రలో అసంకల్పిత స్ఖలనం. అలాంటి ఒక సందర్భం అతనిని అపవిత్రము చేస్తుంది. అపవిత్రత కొరకు అతనికి పరిహారం **నీళ్లతో స్నానము చేయాలి**; అతడు **సాయంకాలమువరకు అపవిత్రుడగును. ఏ బట్టమీదను** వీర్యస్ఖలనమగునో అది **ఉదుకబడి సాయంకాలము వరకు అపవిత్రమైయుండును.**

**వచనము 18.** రెండవ రకమైన అపవిత్రత ఒక పురుషుని యొక్క **వీర్యస్ఖలనం** ఒక స్త్రీకు సంబంధించినది. ఒకవేళ **ఒక పురుషుడు ఒక స్త్రీ** లైంగిక సంబంధము కలిగియుంటే,

ఇద్దరు అపవిత్రులు మరియు **నీళ్లతో స్నానము** అవసరము, వారు **సాయంకాలమువరకు అపవిత్రులైయుందురు.** అప్పుడు, బహుశా, మరల పవిత్రులు కావచ్చు. Warren W. Wiersbe చెప్పాడు,

> మోషే ఉత్సవ అపవిత్రతతో వ్యవహరించుచున్నాడు, గాని నైతిక అపవిత్రతతో కాదు. ఎందుకంటె సంభోగం దేహ స్రావాలను కలిగియుంటుంది, మరియు దేహ స్రావాలు ఒక వ్యక్తిని అపవిత్రంగా చేస్తాయి, భార్య భర్తలు వారినివారు కడుగుకొనుటకు బాధలు భరించి ఉత్సవ పవిత్రత నిర్వహించాలి.[6]

## ఒక స్త్రీ యొక్క అపవిత్రత (15:19-30)

### ఒక స్త్రీ యొక్క సహజ స్రావము చేత కలిగిన అపవిత్రత (15:19-24)

**[19]స్త్రీ దేహమందుండు స్రావము రక్తస్రావమైనయెడల ఆమె యేడు దినములు కడగా ఉండవలెను. ఆమెను ముట్టు వారందరు సాయంకాలమువరకు అపవిత్రులగుదురు.**
**[20]ఆమె కడగా ఉన్నప్పుడు ఆమె దేనిమీద పండుకొనునో అది అపవిత్రమగును; ఆమె**
**దేనిమీద కూర్చుండునో అది అపవిత్రమగును. [21]ఆమె పడకను ముట్టు ప్రతివాడు తన**
**బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడై**
**యుండును. [22]ఆమె దేనిమీద కూర్చుండునో దాని ముట్టు ప్రతివాడు తన బట్టలు**
**ఉదుకుకొని నీళ్లతో స్నానము చేసి సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. [23]అది**
**ఆమె పరుపుమీదనైనను ఆమె కూర్చుండిన దానిమీదనైనను ఉండినయెడల దానిని**
**ముట్టు వాడు సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. [24]ఒకడు ఆమెతో**
**శయనించుచుండగా ఆమె రజస్సు వానికి తగిలినయెడల, వాడు ఏడు దినములు అపవిత్రు డగును; వాడు పండుకొను ప్రతి మంచము అపవిత్రము.**

15:18లో మొదటిగా, పురుషునితో సంబంధముల గూర్చి స్త్రీ దేహ స్రావములను గూర్చి చట్టములోనికి పరిచయం చేయబడినది. 15:19లో ఆరంభమై, వారి స్వంత శరీర స్రావాల నుండి - మొదట ఋతుచక్రము యొక్క సాధారణ స్రావాలకు, మరియు అప్పుడు కొంతకాలము కొనసాగిన అసహజ రక్తస్రావమునకు దృష్టి మళ్లుతుంది.

**వచనములు 19-23.** ఈ వాక్యం యొక్క దృష్టి ఒక స్త్రీ యొక్క రుతుక్రమములో **రక్తము** స్రావముగా గుర్తించబడినది. ఒకసారి ఆమె సాధారణ స్రావము మొదలైతే, ఆ స్త్రీ అపవిత్రముగా పరిగణించబడి **యేడు దినములు కడగా ఉండాలి.**

ఆమెయొక్క అపవిత్రతకు పరిణామాలు ఒక పురుషుని కొనసాగుచున్న దేహ స్రావములకు సమానముగా ఉన్నవి: ఆమె అపవిత్రతతో ఆమె ముట్టుకొనిన ఏదైనా ఆమెను ముట్టిన ఏదైనా అపవిత్రము. **ఆమెను, ఆమె పడకను,** ఆమె కూర్చిండిన **దేనినైన** ముట్టినవాడు **అపవిత్రుడగును. మరల** పవిత్రుడగుటకు, ఆ వ్యక్తి **అతని బట్టలు ఉదుకుకొని, నీళ్లతో స్నానముచేసి, సాయంకాలమువరకు అపవిత్రుడగును.**

**వచనము 24.** ఒక పురుషుడు స్త్రీతో శయనించుచుండగా (ఆమెతో లైంగిక సంబంధము కలిగియుండగ) ఈ సమయము అతనికి, ఆ స్త్రీతో కలిపి, **యేడు దినములు అపవిత్రమగును.** ఒకవేళ అది జరిగితే, అతడు కూర్చుండినది ఏదైనా లేక పడుకొనిన అది కూడ **అపవిత్రమగును.**

ఈ విధులు ఈరోజు బైబిలు విద్యార్థులకు వింతగా అనిపిస్తుంది. Gordon J. Wenham ఈ అవగాహన యొక్క సవాలును దానియొక్క పరిష్కారమును చర్చించాడు:

> ఋతుక్రమము గూర్చిన విధులు మొదటి పరిశీలనలో ఆధునిక మనస్సుకు చాలా కఠినంగా కనబడుతుంది. ఇశ్రాయేలులో ప్రతి స్త్రీ ఒక నెలలో వారం రోజులు ముట్టుకోకూడని ఒక స్థితి పొందునని వారి ముఖ ప్రదర్శనలో కనబడుతుంది. కాని . . . కౌమారానికి మెనోపాజ్ కు మధ్య ఒక రుతుక్రమము అనుభవించుటకు స్త్రీ కొరకు ఇది బహుశ చాలా ఇటీవలి విషయం. ఇది ఆడ శరీరశాస్త్రం మారుట వలన కాదు, కాని ఆధునిక పశ్చిమ సమాజము యొక్క వివిధ సామాజిక అలవాట్ల కారణం. పురాతన ఇశ్రాయేలులో మూడు అంశాలు కనీసం వివాహిత స్త్రీల మధ్య కూడ అత్యంత అరుదుగా రజస్సును చేయుటకు కలిసేవి. ఇవి త్వరిత వివాహం . . . ఆలస్యంగా తల్లిపాలు మాన్పించడం . . . పెద్ద కుటుంబాల కొరకు కోరిక . . . లేవీ. 15:19-24 యొక్క విధులతో ఎక్కువగా ప్రభావితం చేయబడిన స్త్రీలు కేవలం వివాహంకాని యవ్వన అమ్మాయిలు కావచ్చు.[7]

## "అనేక దినములు" కొనసాగు ఒక స్త్రీ యొక్క స్రావము చేత కలిగిన అపవిత్రత (15:25-30)

**[25]ఒక స్త్రీ కడగా ఉండుకాలమునకు ముందుగా ఆమె రక్తస్రావము ఇంక
అనేకదినములు స్రవించినను ఆమె కడగానుండు కాలమైన తరువాత స్రవించినను, ఆమె
అపవిత్రత ఆమె కడగానుండు దినములలోవలెనే ఆ స్రావదినములన్నియు ఉండును,
ఆమె అపవిత్రురాలు. [26]ఆమె స్రావదినములన్నియు ఆమె పండుకొను ప్రతి మంచము
ఆమె కడగానున్నప్పటి మంచమువలె ఉండ వలెను. ఆమె దేనిమీద కూర్చుండునో అది
ఆమె కడగా ఉన్నప్పటి అపవిత్రతవలె అపవిత్రమగును. [27]వాటిని ముట్టు ప్రతివాడు
అపవిత్రుడు. వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలమువరకు
అపవిత్రుడై యుండును. [28]ఆమె ఆ స్రావము కుదిరి పవిత్రురాలైనయెడల ఆమె
యేడుదినములు లెక్కించుకొని అవి తీరిన తరువాత పవిత్రురాలగును. [29]ఎనిమిదవ
నాడు ఆమె రెండు తెల్ల గువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను ప్రత్యక్షపు
గుడారము యొక్క ద్వారమునకు యాజకునియొద్దకు తేవలెను. [30]యాజకుడు
ఒకదానిని పాపపరిహారార్థబలిగాను ఒకదానిని దహనబలిగాను అర్పింపవలెను. అట్లు
యాజకుడు ఆమె స్రావవిషయమై యెహోవా సన్నిధిని ఆమె నిమిత్తము ప్రాయశ్చిత్తము
చేయవలెను.**

**వచనము 25.** 15:25లో ఆరంభమగు చట్టము యొక్క ప్రధాన అంశము ఏదనగా

ఒక స్త్రీ సాధారణ రక్తస్రావముకు తోడు ఏదైనా **రక్త . . . స్రావము** కలిగియుంటే ఆమెను సంప్రదాయముగా **అపవిత్రము** చేస్తుంది. అలాంటి ఒక స్థితికి వైవిధ్యమైన భౌతిక సమస్యలు కారణం కావచ్చు; అవి అన్నియు ఆమెను సాంప్రదాయంగా **అపవిత్రము** చేస్తాయి. ఒక ఉదాహరణగా, మార్కు 5:25-34లో యేసు చేత స్వస్థపరచబడిన స్త్రీ గూర్చి ఆలోచించవచ్చు. ఆమె "ఒక రక్తస్రావము" లేక "ఒక రక్త సమస్య" పన్నెండు సంవత్సరాలు కలిగియున్నది (KJV).

**వచనములు 26, 27.** ఒక స్త్రీ యొక్క రక్తస్రావము అనేక దినములు కొనసాగితే కలుగు పరిణామాలు ఆమె యొక్క సాధారణ స్రావము యొక్క పరిణామాలకు సమానముగా ఉన్నాయి. ఆమె **అపవిత్రముగా** ఉండగా, ఆమె ముట్టినది, లేక ఆమెను ముట్టినది ఏదైనా, **ఆమె అపవిత్రత** చేతకలుషితం చేయబడుతుంది.

కొనసాగుచున్న రక్తస్రావము గలిగిన ఒక స్త్రీ నుండి పొందిన అపవిత్రతకు పరిష్కారము కొనసాగుతున్న దేహ స్రావములు గల ఒక పరుషునికి సమానంగా ఉంటుంది: స్త్రీ యొక్క స్రావము వలన అపవిత్రుడైన ఒక వ్యక్తి **అతని బట్టలు ఉదుకుకొని, నీళ్లతో స్నానముచేసి, సాయంకాలమువరకు అపవిత్రునిగా యుండును.**

**వచనములు 28-30.** పవిత్రమగుటకు, ఆ స్త్రీ తనకుతానే, పురుషుడు అసహజ దేహ స్రావములు కలిగియున్నప్పుడు వెళ్లిన అదే పద్ధతి గుండా వెళ్ళవలసిన అవసరం ఉన్నది (15:13-15). ఆమె అదేవిధంగా మూడు - దశల పద్ధతి అనుసరించాలి: (1) ఆమె అసహజ రక్తము యొక్క **స్రావము** నుండి పవిత్రమవ్వాలి, లేక స్వస్థపరచబడాలి (15:28). (2) ఆమె **యేడు దినములు లెక్కించుకొని**, బహుశా ఆ సమస్య మరల ఖచ్చితంగా తిరిగిరాకుండ చూచుకొనుటకు. ఈ సమయము తరువాత, ఆమె **పవిత్రముగా** పరిగణించబడుతుంది (15:28). (3) అసహజ దేహ స్రావములు ఆగిన ఒక పురుషుని వలె అదేవిధంగా అర్పణలు ఆమె చేయాలి: **రెండు** పక్షులు, **ఒకటి పాపపరిహారార్థ బలి కొరకు మరియొకటి దహనబలి కొరకు** (15:29, 30). ఈ అర్పణలతో, ఆమె సాంప్రదాయ పవిత్రత పొందుకొని యెహోవాకు కృతజ్ఞత మరియు ప్రాయశ్చిత్తము వ్యక్తీకరిస్తుంది.

## ఒక సారాంశము (15:31, 32)

**[31]ఇశ్రాయేలీయులు తమ మధ్యనుండు నా నివాసస్థల మును అపవిత్రపరచునప్పుడు వారు తమ అపవిత్రతవలన చావకుండునట్లు వారికి అపవిత్రత కలుగకుండ మీరు వారిని కాపాడవలెను. [32]స్రావముగలవానిగూర్చియు, వీర్యస్ఖలనమువలని అప విత్రతగలవానిగూర్చియు, కడగానున్న బలహీనురాలిని గూర్చియు, స్రావముగల స్త్రీ పురుషులనుగూర్చియు, అపవిత్రురాలితో శయనించువానిగూర్చియు విధింపబడి నది ఇదే.**

లేవీయకాండము యొక్క ఈ భాగములో, ఒక సారాంశ ప్రకటనతో, వాక్య భాగం ముగుస్తుంది.

**వచనములు 31, 32.** ఈ అధ్యాయము యొక్క ఆఖరి రెండు వచనములు అప్పుడే

ఇవ్వబడిన విధులు ఏమిటి అని పునరుద్ఘాటిస్తుంది: అవి ఒక పురుషుడైన లేక ఒక స్త్రీయైన స్రావముగలవారికి సంబంధించినవి. ఈ అధ్యాయములో చర్చించబడిన నాలుగు పరిస్థితులను గూర్చి సారాంశము చెప్పుచున్నది: వీర్యస్ఖలనము గల ఒక పురుషుడు; కడగా నున్న ఒక స్త్రీ; అసహజ స్రావము గలిగినవారు, ఒక పురుషుడైన లేక ఒక స్త్రీయైన; మరియు ఒక అపవిత్ర స్త్రీతో సంబంధములు గలిగిన ఒక పురుషుడు.

అయితే, వచనము 31 *ఎందుకు* ఈ విధులు ఇవ్వబడెను అనేదానిగూర్చి మాట్లాడుతుంది: దేవుడు తన స్వంతముగా గుర్తించిన ప్రత్యక్ష గుడారము[8] యొక్క పరిశుద్ధత కాపాడుటకు. స్పష్టముగా, ఇవ్వబడిన విధులు, ఒకవేళ పాటిస్తే, ఒక దేహ స్రావము వలన ప్రత్యక్ష గుడారము పవిత్రతను ఉల్లంఘించకుండ ఒకరిని నివారించవచ్చు. "పరిశుద్ధము" అని విభాగింపబడిన దానితో ఒకవేళ ఏదైనా సంబంధములోనికి వస్తే, ఒక తీవ్రమైన పాపము జరిగి బాధాకరమైన పరిణామాలు అనుసరిస్తాయి - కొన్నిసార్లు మరణము కూడ కలిపి. బహుశ, ఈ మాటలను మొదటిగా వినినవారు వాటిని మరింత విశాలముగా అనువదించారు. ఒకవేళ అపవిత్రుడైనవాడు ఈ వాక్యములో కనుగొనబడిన సూచనలు అనుసరించకుండ పాళెము లోపల జీవితమునకు అనుమతించబడితే, మొత్తము ప్రజలు అపవిత్రులగుదురు. అనగా, బదులుగా, ప్రత్యక్ష గుడారము ప్రభావితమవుతుంది. ఒకవేళ ప్రత్యక్ష గుడారము అపవిత్రతతో చుట్టముట్టియుంటే, అప్పుడు దేశము మొత్తము నాశనమగు ప్రమాదములో ఉంటుంది.

## 15వ అధ్యాయమునకు సంబంధించి రెండు అదనపు ప్రశ్నలు

ఈ అసాధారణ నియమాలకు సంబంధించి రెండు ప్రశ్నలు మిగులుతాయి. కొంతమంది పాఠకులు అలాంటి వ్యక్తిగత విషయాలు అన్నియు దేవుని ధర్మశాస్త్రములో ఆయన ప్రజల కొరకే అయ్యుండొచ్చు అని దానిని గూర్చి ఆశ్చర్యపడతారు.

### వ్యక్తిగత విషయాలను ప్రజా విధులు ఎలా క్రమబద్ధీకరిస్తాయి?

సాధారణముగా, ఒకరు అడగవచ్చు, "వ్యక్తిగత పరిస్థితులకు అన్వయించుట వలన ఈ ప్రజా విధులు పాటించవలెను అని ఒకరు ఎలా ఊహించగలరు?" ప్రత్యేకముగా, ప్రజల యొక్క చాలా వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన ఆ విధులు, లేవీయకాండము 15లో కనుగొనిన విధులు ఇశ్రాయేలీయులు ఆచరించాలి లేక అమలు చేయాలి అని యెహోవా ఎలా ఆశించగలడు? ఏ జంతువులూ పవిత్రము లేక అపవిత్రము అనేదాని గూర్చిన ప్రశ్నలు ఎవరైనా చూడగల లక్షణాలు కలిగియుంటాయి. ఒక శిశువు జన్మించినప్పుడు (12వ అధ్యాయము యొక్క అంశము), వాస్తవము రహస్యముగా ఉంచబడదు. కుష్ఠు యొక్క సమస్యలు (13 మరియు 14 అధ్యాయాలలో వ్యవహరించబడినవి) ఒక వ్యక్తి, ఒక వస్త్రము, లేక ఒక యిల్లు యొక్క ప్రదర్శనకు సంబంధించియుంటుంది.

దానికి విరుద్ధముగా, ఒక పురుషుడు లేక ఒక స్త్రీ ఒక దేహ స్రావముతో ఎవరికి తెలియకుండ అపవిత్రముగా ఉందురు; మరియు ఆ స్థితిలో, అతడు లేక ఆమె ఇతర వస్తువులను ప్రజలను అపవిత్రం చేయును. 15వ అధ్యాయములో ఇవ్వబడిన కారణాలు

కొరకు ఎవరైనా అపవిత్రముగా ఉన్నప్పుడు ఎవరికైనా ఎలా తెలుస్తుంది? ఉదాహరణకు, ఒక పురుషుడు ఒక ఇబ్బందికరమైన బాధను ప్రజలకు చెప్పి మరియు అది నిలచిపోయినప్పుడు చివరికి ఒక అర్పణ చేయాలి ఎలా? అనేకమైన జవాబులు సాధ్యము.

ఈరోజు అనేక ప్రజల యొక్క జీవన విధానము కన్నా అరణ్యములో పురాతన ఇశ్రాయేలు జీవితము వ్యత్యాసముగా ఉన్నది. యునైటెడ్ స్టేట్స్ లో ఉన్న ప్రజలు, ఉదాహరణకు, గోప్యతకు విలువిస్తారు. వారు ఎవరికి వారిని గూర్చి తెలియకుండ అన్ని రకాల సమస్యలు కలిగియుందురు. ఇశ్రాయేలు పాళెములో గోప్యతకు విలువనివ్వబడదు లేక సాధ్యము కాదు. ఒకవేళ ఒకరు అతని లేక ఆమె లైంగిక సమస్యలు గోప్యంగా ఉంచాలని ఆశించిన, అలా చేయడం కష్టముగా ఉంటుంది.

మరియొక అవకాశము అసహజ స్రావములు వారు ప్రభావితం చేయు ప్రజలను హెచ్చరించవచ్చు, వారిని యాజకుల యొద్దకు వెళ్లమని ప్రోత్సహిస్తు, వారు ఇశ్రాయేలీయుల కొరకు వైద్యులుగా మరియు ఆరోగ్య పరిశీలకులుగా పనిచేశారు. సహాయం లేక సలహా పొందుటకు, యాజకునికి, ఒకవేళ కాకపోతే ఇతరులకు వారు వ్యక్తిగత పరిస్థితి చెప్పియుండాలి; మరియు యాజకుడు 15వ అధ్యాయములో నున్న విధులను అనుసరించమని సమస్యలతో ఉన్న వారికి అవసరమని చెప్తాడు.

మూడవ అవకాశం ఏదనగా సులువుగా ఇశ్రాయేలీయులు వారు చేయవలసినది బోధించబడి తద్వారా వారు అంతర్గీకరించబడి ఆ బోధలను పాటించారు. వారి వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలిసిన తెలియకపోయిన, వివరించబడిన రకరకాల దేహ స్రావములతో వారు సోకియున్నప్పుడు వారు యెహోవా యొక్క సూచనలను అనుసరించారు.

ఒక భావనలో, ఒకరి యొక్క అపవిత్ర స్థితికి సంబంధించి, ఈరోజు జరుగుచున్న మంచి శుభ్రతకు సంబంధించి అప్పుడు జరిగియుండవచ్చు. ఒక వ్యక్తికి తన చేయిని మరియొకరితో కరచాలనం చేయడం అసాధారణం కాదు, గాని ఇతర వ్యక్తికి అతని చేయి ఇవ్వకుండ ఇలా చెప్పడం: "నేను ఒక వైరస్ నుండి కోలుకొంటున్నాను, అది నీకు రాకూడదు." ఒకరు ఒక వైరస్ రాకుండ ఇతరులను రక్షించుటకు ప్రయత్నించువారు నిజముగా అతడు క్రిములను వ్యాపించకుండ ఇతరులకు సోకకుండ ఉండాలని నమ్ముతాడు. అలాంటప్పుడు, ఒకరు ఒక ఇశ్రాయేలీయుల పురుషుడు లేక స్త్రీ ఒక స్నేహితునికి లేక కుటుంబ సభ్యునికి, "అక్కడ కూర్చొనవద్దు. నేను ఇప్పుడు అపవిత్రముగా ఉన్నాను, నేను ఇప్పుడే అక్కడ కూర్చున్నాను. బదులుగా ఇక్కడ కూర్చో" అని చెప్పడం ఊహించుకొనగలరు. అతడు ఎందుకు అలాంటి ఒక విషయం చేశాడు? ఎందుకంటె దేవుని విధుల యొక్క సత్యములో లోతైన నమ్మిక మరియొకరి అపవిత్రతకు సంబంధము లేని ఒక కృతనిశ్చయము.

ఆయన వర్తమానము తీవ్రముగా తీసుకొనమనుటకు దేవుడు వ్యక్తిగతంగా మంచి కారణం ఇచ్చాడు. ఆయన ప్రజలు విధులను "అపవిత్రతతో చావకుండునట్లు" పాటించాలని చెప్పాడు (15:31). అలాంటి ఒక ప్రకటన ఎవరికైనా అతడు లేక ఆమె అపవిత్రత గూర్చి ముందుగా తెలిసికొనిన లేకపోయిన ప్రతి ఇశ్రాయేలునకు దేవుని యొక్క ఈ విధులను తీవ్రముగా తీసుకొనుటకు గొప్ప ప్రేరణ ఇచ్చియుండవచ్చు.

## ఈ స్రావములను దేవుడు ఎందుకు “అపవిత్రము” గా విభాగించాడు?

రెండవ ప్రశ్న - “దేవుడు ఈ స్రావములను ఎదుకు అపవిత్రముగా పరిగణించాడు?” - అనేదానికి అనేక రకాలుగా సమాధానమివ్వవచ్చు. ఈ విధులలో ఏవియు ఒక భర్త మరియు అతని భార్య మధ్య లైంగిక క్రియ తప్పు లేక పాపము అని బోధించలేదని మనము తప్పక జ్ఞాపకముంచుకోవాలి.

ఆరంభములో, మానవుడు పడిపోకముందు, “దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను . . . స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను; మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించమని” దేవుడు వారికి చెప్పెను (ఆది. 1:27, 28). ఆరంభము నుండి సంభోగము మరియు శిశు జననము దేవుని యొక్క ప్రణాళికలో ఉన్నాయి (పాపము వలన ప్రసవమునకు బాధ జతచేయబడినది; ఆది. 3:16).

క్రొత్త నిబంధనలో, ప్రేరేపించబడిన రచయితలు వివాహములో లైంగిక సంబంధములకు వారి ఆమోదము ఇచ్చారు (1 కొరింథీ. 7 చూడుము). హెబ్రీ రచయిత, “వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను” అని చెప్పాడు (హెబ్రీ. 13:4; KJV).

లేవీయకాండము 15లో లైంగిక క్రియలకు దేవుడు “అపవిత్రత” ఆపాదించడం కొరకు కారణాలు గూర్చి ఒక ముగింపునకు చేరుకొనుటకు ఒకరు ప్రయత్నించుచుండగ, అతడు దేవుడు సంభోగమును దానికదే అపవిత్రముగా ముద్ర వేయుటకు ఉద్దేశించాడని అతడు ముగించకూడదు. ఒక భర్త అతని భార్య చేత ప్రధానము చేయబడినప్పుడు అది ఆరోగ్యకరముకాదు లేక పాపము అని బైబిలు ఎన్నడు చెప్పడం లేదు.

అప్పుడు, దేవుడు ఎందుకు ఒక పురుషుడు లేక ఒక స్త్రీ యొక్క “దేహము” నుండి ఒక “స్రావము” “అపవిత్రత” కలిగించెనని చెప్పుటకు విధులను ఇచ్చాడు? Roy Gane స్రావములు అపవిత్రత కలిగించాయి ఎందుకంటె పతనము యొక్క ఫలితమైన ఒక పురుషుని యొక్క మరణమునకు ఒక సంబంధము అని సూచించాడు (ఆది. 3). లేవీయకాండము 15:16-24లో మాట్లాడబడిన స్రావములు పునరుత్పత్తి యొక్క పద్ధతితో జతచేయబడియున్నవి. ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ యొక్క సాధారణ స్రావములు క్రొత్త ప్రాణము సృష్టికి అవసరం. అయితే, ఈ జీవితం నైతికమైనది. అందువలన, దేవుడు ఆయన ఏకైక అమరత్వమును, ఆయన పరిశుద్ధతలో ప్రతిబింబించి, మానవుని యొక్క నైతికతను అపవిత్రతలో పోలుస్తూ ప్రకటిస్తూ ఉద్ఘాటించాడు (రెండు స్రావములచేత ప్రదర్శించినట్లుగా). ఈ అపవిత్రత ఉత్సవ అపవిత్రత (నైతిక పాపము కానట్టి), మరియు సరిచేయుటకు కొద్దిగా అవసరం; ఈ వాస్తవాలు దేవుడు మానవుని యొక్క నైతికతను ఒక పాపము లేక ఒక దారుణ తప్పిదముగా చూడడు.[9]

ఒక దీర్ఘ చర్చలో, Wenham లేవీయకాండము 15లో పురుషుని స్త్రీ స్రావములకు “అపవిత్రత” అనే పేరు ఆపాదించిన దాని కారణమునకు సంబంధించి ఒక చాలా రకముల అభిప్రాయాలను సూచించాడు. అతని అభిప్రాయాల జాబితా క్రింది విధముగా సంగ్రహించవచ్చు:

1. 15వ అధ్యాయములో కనుగొనబడిన విధుల వెనుక కేవలం పరిశుభ్రమైన కారణాలు ఉన్నాయి.
2. లైంగిక సంబంధాలు దయ్యముల శక్తితో జతకలిగియున్నవి (వాక్యములో అలాంటి ఒక దృశ్యమునకు సమర్ధన లేనప్పటికీ).
3. ఇక్కడ ఉన్న ఈ విధులకు కారణాలు వివరించుటకు ప్రయత్నించుటకు బదులుగా, కొందరు సులువుగా పురాతన మతములతో పాటుగా యూదామతం అదేవిధమైన విధులను కలిగియుంది అని గమనించారు.
4. ఈ దేహ స్రావములు పాపము మరణమునకు సంకేతమైనవి. అందువలన, ఈ విధులు మానవునికి అతడొక పాపియని మరియు ఆ పాపము అతని అంతర్గత ఆలోచనలను వ్యక్తిగత క్రియలను ప్రభావం చూపునని జ్ఞాపకము చేయుటకు.
5. ఈ విధులు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధత ఉద్ఘాటించి ఇతరుల నుండి దేవుని ప్రజలను వేరుచేయుటకు సహాయపడినవి.
6. పరిశుద్ధత అపవిత్రత కలిగించిన ప్రతి కళంకములకు పరిపూర్ణత సమానము చేయుట వలన, దేశ స్రావములు ఇశ్రాయేలీయులను అపవిత్రం చేసి పరిశుద్ధ ప్రత్యక్ష గుడారము సేవలలో పాలుపంచుకొనుటకు అనర్హులుగా చేశాయి. ఈ విధులు అందువలన ఇశ్రాయేలు యొక్క స్థాయిని చుట్టుపక్కల దేశములతో సంబంధించి సంకేతమైనవి మరియు "కనానీయులతో అంతర్గత వివాహము మరియు ఒక్కటిగా ఎన్నుకోబడిన పరిశుద్ధ దేశముగా ఇశ్రాయేలు యొక్క ప్రత్యేక హోదాతో వివాదంలో ఉంచిన విదేశీ ఆచారాలు సంప్రదాయాలకు వ్యతిరేకముగా నిషేధించు విధులకు వ్యక్తీకరణ ఇచ్చాయి."
7. సరియైన సమాధానము కాలుష్యమునకు సంబంధించిన విధులు నైతికతను ప్రోత్సహించుటకు ఉద్దేశించబడి యుండవచ్చు. ప్రత్యేకముగా, అవి "లైంగిక ప్రవర్తనలో నిగ్రహం" ప్రోత్సహించాయి. అలాగే, ఒకవేళ అనుసరిస్తే, అవి ఇశ్రాయేలును అన్య మతాలలో ఎక్కువగా ఆచరించు మత వ్యభిచారము పునరుత్పత్తి కర్మలు నుండి తొలగిస్తాయి, మరియు అవి సాధారణ వ్యభిచారమును ప్రోత్సహించవు.[10]

ఈ రకమైన అభిప్రాయలు సాధ్యము ఎందుకంటె వాక్యము దానికదే ఈ నియమాలకు కారణాలు ఇవ్వలేదు, కేవలం వారు దేవుని సంతోషపరచుటకు పాటించాలి ఆయన ఉగ్రతను తప్పించుకోవాలి అని ఉద్ఘాటించాయి (15:31-33 చూడుము). ఈ సిద్ధాంతాలలో కొంత విలువ యుంటుడగా, బహుశా ప్రశ్నతో వ్యవహరించుటకు సులువైన విధానము, ముందుగా సూచించినట్లు, ఆచార "అపవిత్రత" దానికదే అసహజ లేక అసాధారణముగా కలిగియున్నది. *అక్షరాల* "అపవిత్రముగా ఉన్న కొన్ని విషయాలు (రోజంతా పొలములో పనిచేయుట లేక దుమ్ము రహదారుల వెంట నడవడం కారణంగా అపరిశుభ్రమైన చేతులు లేక పాదాలు వంటివి) అవి ఆచారంగా అపవిత్రం కాదు ఎందుకంటె అవి సాధారణ లేక సహజంగా సూచించబడతాయి. దానికి విరుద్ధముగా, ప్రజలు వస్తువులపై కుష్ఠు ఒక అసహజ రూపు కలిగియుంటుంది. శిశు జననం ప్రతి

రోజు జరగదు; అది వ్యత్యాసము.

అదేవిధంగా, అపవిత్రతకు కారణమైన దేహ స్రావములు, నిర్వచనము బట్టి, సాధారణం కాదు. ఒకవేళ అవి సాధారణం అయితే, అవి గుర్తించబడవు. దానికి బదులుగా అవి అసాధారణమైతే, అవి గమనించబడును; మరియు ఆ భావనలో, అవి సహజం కాదు.[11] అందువలన, పవిత్రత/అపవిత్రత యొక్క నియమాలను పాటించుటలో, అవి "అపవిత్రము"గా గుర్తించాలి.

ఆ తీర్పు అన్వయింపబడిన ఇశ్రాయేలీయుని దిగ్భ్రాంతికి, అపకీర్తికి, లేదా నిరుత్సాహానికి గురిచేసి ఉండకపోవచ్చు. "అపవిత్రమైన"వారిగా ముద్రింపబడడం అంటే "పాపులు"గా ముద్రింపబడుట వంటికి కాదు అని దేవుని ప్రజలకు తెలుసు. తమ సొంత తప్పిదము ఏమీ లేకుండానైనా ఒకరు అపవిత్రులు కాగలరు అని వారికి తెలుసు. ప్రతి ఒక్కరికి కూడా ఒకే విధమైన జ్ఞానము ఉన్న విషయం కూడా వారికి విదితమే. సాధారణంగా, "అపవిత్రులు"గా ముద్రింపబడుట వలన వచ్చే పర్యవసానములు ప్రత్యేకముగా భారభరితమైనవిగా ఉండవు. కాబట్టి, "అపవిత్రుడని" పిలువబడుట అవమానముగా పరిగణింపబడినదని చెప్పుట అనుమానముతో కూడినది, కారణం సదరు వ్యక్తి ముందు పేర్కొనబడిన శారీరక స్రావములలో ఒక స్రావమైనా అనుభవించి ఉంటాడు.

ఇంకా చూస్తే, పవిత్ర/అపవిత్ర విధానములో ఇశ్రాయేలునకు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. వేదాంతశాస్త్ర పరంగా చూస్తే, ఈ నియమములను అనుసరించడం వలన వాటిని ఇచ్చిన దేవునికి ఇష్టులుగా ఉండేవారు, అలాగే దేవుని ప్రత్యక్షగుడారమును మరియు దేవుని జనాంగమును కూడా పరిశుద్ధముగా ఉంచేవారు. ధార్మిక లేదా నైతిక పరంగా చూస్తే, దేవుని నైతిక ఆంక్షలకు అనుగుణ్యముగా తమ లైంగిక ప్రవర్తన ఉండునట్లు ఈ నియమములు వారిని నడిపినవి. ప్రయోగాత్మకత పరంగా చూస్తే, ఈ న్యాయవిధులు దేవుని ప్రజలకు ఒక ఆరోగ్యవంతమైన వాతావరణమును నిర్మించులాగున దోహదపడినవి.

## అన్వయము

### లైంగిక వ్యవహారమును గూర్చిన పరిశుద్ధ

### గ్రంథపు బోధ (అధ్యాయము 15)

మానవ లైంగిక సంబంధములను గూర్చిన ఆజ్ఞలు లేవీయకాండము 15లో ఉన్నాయి. మనము పాత నిబంధన క్రింద కాక క్రొత్త నిబంధన క్రింద ఉన్నాము గనుక, అక్కడ ఉన్న నియమములు (లేవీయకాండములోని మిగిలిన అధ్యాయములలో వలే) కేవలము ఇశ్రాయేలీయులకు మాత్రమే కాని నేటికాలములో మనకు వర్తించవు. అయినప్పటికీ, పరిశుద్ధ గ్రంథము లైంగిక క్రియలను గూర్చి ఏమి చెప్తుందో తెలుసుకొనుటకు ఈ నియమములు మనకు కొంత దోహదపడుతున్నాయి.

లైంగిక క్రియను గూర్చి నేడు మనకు చెప్పుటకు దేవుని వద్ద ఉన్న ఒకే పదము

“వద్దు” అనేది మాత్రమే అని మనము అనుకొనవచ్చు! లైంగిక క్రియను గూర్చి మాట్లాడేటప్పుడు, ప్రచారకులు మరియు బోధకులు ఎక్కువ సమయమును దాని ప్రతికూల విషయములను గూర్చి - అనగా దేవుడు ఏమి అనుమతించడో అనే విషయములను - గూర్చి చర్చించుటలోనే గడుపుతారు, తద్వారా క్రొత్త నిబంధనలో ఈ లైంగిక క్రియను గూర్చిన వాస్తవికమైన బోధన ఏమీ లేదా అని మనకు అనిపిస్తుంది. మనము దీనిని నమ్మినట్లయితే, మనము తెలుసుకొనవలసిన విధముగా మనకు క్రొత్త నిబంధన తెలియదు.

*నిషేధాత్మకమైనవి.* నిజానికి క్రొత్త నిబంధనలో లైంగిక క్రియను గూర్చి నిషేధాత్మకమైన విషయాలు లేవు; మనము వినవలసిన, నమ్మవలసిన మరియు విధేయత చూపవలసిన “కూడనివి” కొన్ని దానిలో ఉన్నాయి. జారత్వము మరియు వ్యభిచారము పాపపూరితమైనవనియు (1 కొరింథీ. 6:15, 18; గలతీ. 5:19; ఎఫెసీ. 5:3; హెబ్రీ. 13:4) స్వలింగ సంపర్కము తప్పు అనియు బోధిస్తుంది (రోమా. 1:26, 27; 1 కొరింథీ. 6:9-11). మోహపు ఆలోచనలు కూడా తప్పే అని అది బోధిస్తుంది (మత్తయి 5:27, 28; కొలస్సీ. 3:5; యాకోబు 1:14, 15). నిజానికి, ఈ క్రియల విషయములో అపరాధులైన వారు మారుమనస్సుపొందితేనే మినహా నరకములో శిక్షించబడాలని క్రొత్త నిబంధన ప్రకటిస్తుంది (గలతీ. 5:21; ప్రకటన 21:8).

మనము కూడా ఊరకే ఇట్టి మాటలు చెప్పి వాటిని గూర్చి మర్చిపోతాము. జారత్వము బాగుగా ప్రబలుతున్న రోజులలో మనము జీవించుచున్నాము, వివాహము చేసుకొనకపోయినా సిగ్గులేకుండా ఒకటిగా నివసించే జంటలు చాలా ఉన్నాయి, మరియు బహుశ అమెరికాలో పుడుతున్న పిల్లలలో సగము వరకు వివాహ బంధము బయట జన్మిస్తున్నవారే కావడం గమనార్హం. జరుగుతున్న వివాహములలో కూడా సగముపైగా విడాకులతోనే ముగుస్తున్నాయి - మరియు ఈ విడాకులలో అధిక సంఖ్య భర్త లేదా భార్య వ్యభిచారము చేయుటవలన సంభవిస్తున్నవే. నీలిచిత్రముల వినియోగము పెచ్చురిల్లుతున్నది, హేయకరమైన లైంగిక సంపర్కములను గూర్చి చర్చించు పుస్తకములు మరియు చిత్రములు వినోద పరిశ్రమలో ఉన్నవారందరికీ గొప్ప సంపదను చేకూర్చిపెడుతున్నాయి. ఈ చెడుతనమునకు తోడు, అనేకులచే స్వలింగ సంపర్కము “ప్రత్యామ్నాయ జీవనవిధానము”గా అంగీకరింపబడుతుంది. ఇటువంటి సమయములో, నమ్మకస్థులైన క్రైస్తవులు పాపపూరితమైన లైంగిక ఆచారములకు వ్యతిరేకముగా మాట్లాడాలి. మరింత ముఖ్యముగా, క్రైస్తవులు నీతికరమైన జీవితములను జీవిస్తూ ఇట్టి ప్రయోగముల నుండి తమ్ముతాము కాపాడుకొనుచు మంచి మాదిరిని ఉంచాలి.

*వాస్తవికమైనవి.* అయినప్పటికీ, లైంగిక క్రియను గూర్చి క్రొత్త నిబంధన బోధించునవి కేవలము ఈ పైని నిషేధాత్మకమైన సంగతులు మాత్రమే కాదు. ఈ విషయముపై క్రొత్త నిబంధనలో వాస్తవికమైన సంగతులు కూడా ఉన్నాయి.

దేవుడు లైంగిక క్రియను సృష్టించి వివాహములోని ప్రాముఖ్యమైన భాగముగా ఇది ఉండాలని దానిని ప్రతిష్ఠించాడు. పరిత్యాగ పత్రములను గూర్చి యేసుని అడిగినప్పుడు, ఆయన ఆదికాండము నుండి ఉల్లేఖనముగా తీసికొని, “ఇందునిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా

ఉందురు. . . . కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరము ఉన్నారు" అని బదులిచ్చాడు (మత్తయి 19:5, 6). వివాహము దేవునిచే సృష్టించబడినదనియు "ఏకశరీరము"గా రూపించబడినది, అనగా పురుషుడు మరియు స్త్రీకి మధ్య ఒక బంధముగా రూపించబడినదని ఈ వాక్యభాగము చెప్తుంది. "వారిద్దరును ఏకశరీరముగా ఉందురు" అనే మాటలు వివాహములో లైంగిక క్రియ అనేది ఆ ఇద్దరు ఒకటిగా అగుటకు ఒక అంతిమమైన విధానముగా, మరియు వారి ఐక్యతకు కూడా ఒక సూచనగా ఉండునట్లు ఇవ్వబడినది అని చెప్తున్నాయి.

పునరుత్పత్తి నిమిత్తము దేవుడు లైంగిక క్రియను రూపొందించాడు. మానవజాతి వ్యాపించుటకు ఇది సహాయపడుతుంది. దేవుడు పురుషుని మరియు స్త్రీని సృష్టించి వారిని లైంగిక జీవులుగా చేసాడు అనే మాటను ఒకరు అంగీకరించడం అంటే, రెండు లింగముల యొక్క లైంగిక ప్రక్రియలలోని భౌతిక మరియు మానసిక కోణాలు కూడా ఆ ఫలితాన్ని పొందునట్లుగా సహాయపడుటకు దేవునిచే ఇవ్వబడినవే అని కూడా అతడు అంగీకరించాలి. ఉదాహరణకు, పురుషులు మరియు స్త్రీలు కలిగియున్న లైంగిక కోరికలు అనేవి చెడ్డవి మాత్రము కావు. అట్టి కోరికలు లేకుండా, మానవ జాతి కొనసాగడం అనేది జరిగేది కాదు! పునరుత్పత్తి చెందుటకు దేవుడు మానవులను సృష్టించాడు. ఈ కార్యమును భర్త మరియు భార్య జరిగించినప్పుడు, ఒక క్రొత్త జీవితమును సృష్టించడములో వారు దేవునికి సహాయము చేసియున్నారు అనేది ఒక ఆశ్చర్యకరమైన వాస్తవము!

కాగా, ఈ లైంగిక ప్రక్రియ అనునది కేవలము వివాహ బంధములో మాత్రమే ప్రయోగించునట్లు రూపించబడియున్నదని ఈ సమయములో మనము జ్ఞాపకము చేసుకోవాలి. భర్త మరియు భార్య పునరుత్పత్తి క్రియలో భాగము కావాలనేది వారి విషయములో, మరియు పుట్టబోవు బిడ్డలు తండ్రి మరియు తల్లిచే పాలించబడుతున్న ఒక కుటుంబములోనికి జన్మించాలనేది బిడ్డల విషయములో దేవుని ప్రణాళికగా ఉన్నది. ఒక జాతి పునరుత్పత్తి చేసుకొని కొనసాగుటకు లైంగిక ప్రక్రియ ఇవ్వబడినది, కాని ఆ పునరుత్పత్తి మాత్రము కేవలము కుటుంబ విభాగములో మాత్రమే జరగాలి.

ఇద్దరు భాగస్వాములకు సంతృప్తిని ఇచ్చుటకు కూడా దేవుడు లైంగిక క్రియను రూపించాడు. వివాహములోని లైంగిక ప్రక్రియ అందులో పాలుపొందే ఇరువురికి కూడా తృప్తిని ఇచ్చుటకు ఉద్దేశించబడినది. 1 కొరింథీయులకు 7వ అధ్యాయములో, తమ లైంగిక సంబంధములో భార్య మరియు భర్త ఇద్దరు కూడా తమ తమ భాగస్వాములను సంతృప్తిపరచునట్లు చూచుకొనవలెనని చెప్పాడు.

కొందరైతే లైంగిక క్రియ వంశావళి కొనసాగింపునకు అవసరమైనదిగా పరిగణిస్తారు, కాని దీనికంటే ఎక్కువైన దుష్టత్వముగా దానిని పరిగణిస్తారు. బిడ్డలను కనాలనే ఆలోచన లేకుండా గనుక దంపతులు లైంగిక ప్రక్రియలో పాల్గొంటే అది పాపభారితమైనదని కొంతమంది మతబోధకులు బోధిస్తారు. ఏ విధమైన కుటుంబ నియంత్రణ విధానమైనా పాపమే అని వారు నిర్ణయించేసారు. పరిశుద్ధ గ్రంథములో అటువంటి బోధ లేదు. పునరుత్పత్తి కొరకు దేవుడు లైంగిక క్రియను రూపించాడు, కాని భార్యభర్తలిరువురికి కూడా ఒక సంతృప్తికరమైన, అల్లుకుపోయే ప్రేమగల అనుభవాలను కూడా ఇవ్వడానికి దానిని ఉద్దేశించాడు.

*ముగింపు.* పరిశుద్ధ గ్రంథము లైంగిక క్రియను చూస్తున్నట్లుగానే మనము కూడా చూచునట్లు చూచుకోవాలి: వివాహములో భాగముగా ఉండుటకు దేవునిచే రూపించబడిన ఒక క్రియ, అది వివాహమును నిర్వచించే ఏకత్వమునకు సూచనగా మరియు కారణముగా అది ఉంటుంది. మానవజాతి కొనసాగునట్లు చూడడమే కాకుండా, భార్యభర్తలిరువురికి కూడా గొప్ప తృప్తిని అది ఇస్తుంది. లైంగిక క్రియ విషయములో పరిశుద్ధ గ్రంథము కేవలము “వద్దు” అని చెప్పడం లేదు!; కాని వివాహములో మాత్రమే “చేయొచ్చు” అని అంటుంది! ఈ అర్థవంతమైన, ఆనందదాయకమైన మరియు దేవునిచే ఇవ్వబడిన క్రియలో పాలుపొందుటకు భార్యభర్తలు దేవునిచే ఆశీర్వదించబడియున్నారు.

## అపవిత్రత నుండి విడుదల (అధ్యా. 11-15)

లేవీయకాండములో మరియు మోషే ధర్మశాస్త్రము ఆద్యంతము ఉన్న కొన్ని బలమైన నియమములు పవిత్రత మరియు అపవిత్రతకు సంబంధించిన కట్టడలుగా ఉన్నాయి. ఆ నియమములు లేవీయకాండము 11-15 అధ్యాయములలో అధికముగా ఉన్నాయి; మరియు ఈ పుస్తకములోని ఇతర భాగములో కూడా ఇవి ఉన్నాయి, అలాగే పంచగ్రంథముల మిగిలిన భాగములలో కూడా ఉన్నాయి. నిజానికి, NASB అనువాదములో, “పవిత్రమైన” అనే పదము 46 సార్లు ఉంది, మరియు “అపవిత్రమైన” అనే పదము 116 సార్లు ఉంది.

నేటి కాలములో ఈ నియమములు ఎంతటి బలమైనవిగా ఉన్నాయో ఉదాహరించుటకు, తన ఇంటిలోని ఒక దుప్పటిపై చచ్చిన ఒక ఎలుకను ఒకడు కనుగొంటే అట్టివాడు ఏమి చేస్తాడో ఆ వ్యక్తి ఆలోచించవచ్చు. బహుశ, దానిని తాను నేరుగా ముట్టుకొనకుండునట్లు చేతికి గ్లౌసులు తొడుగుకొనో లేక ఏదైనా ఒక పాతబట్టను పట్టుకొనో దానిని తీసికెళ్ళి చెత్తకుండీలో పడవేస్తాడు. తన చేతులను శుభ్రముగా కడుగుకొని ఆ దుప్పటిని ఉదికి, ఆ తరువాత వాడు చేస్తున్న తన పనికి మరలా తిరిగి వెళ్లి జరిగినదానిని మరచిపోవుటకు ప్రయత్నిస్తాడు.

దీనికి విరుద్ధముగా, దుప్పటిపై చచ్చిన ఎలుకను కనుగొన్న మోషే ధర్మశాస్త్రము క్రింద ఉన్న ఒక వ్యక్తి అయితే ఏమి చేసేవాడు? అతడు కూడా, దానిని తీసికెళ్ళి దాని నుండి విముక్తి నొందేవాడే. అయితే ఏమిటి? లేవీయకాండము 11:29-35 ప్రకారముగా, ఆ ఎలుక యొక్క కళేబరమును ముట్టినట్లయితే, “సాయంత్రము వరకు” అతడు అపవిత్రుడు. ఇంకా, ఆ చచ్చిన ఎలుక ముట్టు ప్రతిదీ కూడా అపవిత్రమినదే. ఇదియుగాక, ఆ ఎలుకచే ముట్టబడిన ఆ దుప్పటి కూడా అపవిత్రమైనదై దానిని నాశనము చేయవలసి కూడా ఉండేది.

మనము మోషే నియమము క్రింద కాక క్రీస్తు యొక్క నియమము క్రింద జీవిస్తున్నాము కాబట్టి ఆ విధమైన నియమము మనలను ఒకింత ఆనందింపజేస్తుంది. అయినప్పటికీ, అది మనలను కొంత ఆశక్తిపరచనూ వచ్చు. మోషే క్రింద అపవిత్రతతను గూర్చిన నియమములు ఏమిటి? వాటిలో ఏవేవి ఉన్నాయి, మరియు అవి ఎందు నిమిత్తము ఇవ్వబడినవి? నేటి కాలములో ఆ నియమములతో మనము చేయవలసిన

పని ఏమిటి? ఈ ప్రశ్నలను కొంత పరిశీలన చేద్దాం.

## అపవిత్రతను గూర్చిన నియమములు ఏమి ఆశిస్తున్నాయి?

వాస్తవముగా, ఒకే పాఠములో ఈ నియమములన్నిటిని గూర్చిన సారాంశమును అయితే ఇవ్వలేము. మనము చేయగలిగిందల్లా అపవిత్రతను గూర్చి మోషే యొక్క న్యాయవ్యవస్థలో ఉండిన కొన్ని నియమములను కేవలము పరిచయము చేయడం మాత్రమే.

కొన్ని జంతువులు పవిత్రమైనవిగా మరియు కొన్ని అపవిత్రమైనవిగా 11వ అధ్యాయము తెలియజేస్తుంది. డెక్కలు కలిగి తమ ఆహారమును నెమరవేసుకొనే జంతువులు అనగా, పశువులు, గొఱ్ఱెలు, మరియు మేకలు వంటివి పవిత్రమైనవి. మిగిలినవన్నీ కూడా అపవిత్రమైనవే. ఉదాహరణకు, పందులు డెక్కలుగల జంతువులైనప్పటికీ కూడా తమ ఆహారమును అవి నెమరవేయవు గనుక అవి అపవిత్రములు. పవిత్రమైన మరియు అపవిత్రమైన జలచరముల విషయములో కూడా వ్యత్యాసము చూపబడినది: రెక్కలు పొలుసులు గల చేపలన్నియు కూడా పవిత్రమైనవే. మిగిలిన సముద్ర జీవులన్నియు అపవిత్రమైనవి. అపవిత్రమైన కొన్ని విధములైన పక్షులను గూర్చి కూడా ఈ అధ్యాయము తెలుపుతుంది; బహుశ, ఈ జాబితాలో లేని పక్షులన్నీ కూడా పవిత్రములుగానే పరిగణించబడి ఉండేవి. ఇంకా చూస్తే, పవిత్రమైన మరియు అపవిత్రమైన నాలుగుకాళ్ళతో చరించు జంతువులకు కూడా వ్యత్యాసము తెలుపబడినది. నాలుగుకాళ్ళతో చరించు జీవులలో అధికమైనవి అపవిత్రమైనవి, కాని కొన్ని పవిత్రమైనవిగా ఉండి తినుటకు అనుమతించబడినవి. ప్రత్యేకముగా, "నేతమిడత," "చిన్న మిడత," "ఆకుమిడత," మరియు "మిడతలలో ప్రతివిధమైనవి" అన్నీ కూడా పవిత్రములు మరియు తినదగినవి (11:21, 22) అని వాక్యము చెప్తుంది. వీటికి తోడు, "ప్రాకు జీవరాసులను" గూర్చి కూడా వాక్యము చెప్తుంది ("చిన్న ముంగిస," "చిన్న పందికొక్కు," "ప్రతివిధమైన బల్లి," మరియు "నేలమొసలి" వంటివి) వీటన్నిటినీ కూడా అపవిత్రమైనవిగానే పరిగణించాలి (11:29, 30).

చచ్చిన ఎలుక ఉదాహరణలో చూచినట్లుగానే, అపవిత్రమైన జీవులను ఒకడు ముట్టుట వలన వాడు కూడా అపవిత్రత నొందుతాడు, కాని ఈ వాక్యము యొక్క ప్రధాన అంశము అపవిత్రమైన జాబితాలో ఇవ్వబడిన ఏ ఒక్క దానిని కూడా దేవుని ప్రజలు తినకూడదు అనే నిబంధన. వారు కేవలము పవిత్రములైన జీవులను మాత్రమే తినవలయును (11:46, 47).

ఇశ్రాయేలు చరిత్రలో చాల ప్రసిద్ధిగాంచిన ఆహార నియమములకు ఈ కట్టడలు చాలా ప్రాథమికములు. ఇశ్రాయేలీయులు (యూదులు) సమయమునకు సమయములో ఈ విధమైన ఆహార నియమములకు కట్టుబడి ఉండుటను బట్టి ఇతర ప్రజలందరిలో కూడా చాలా విశిష్టత గలవారు.

బిడ్డ యొక్క జననమును గూర్చి 12వ అధ్యయము మాట్లాడుతుంది. స్త్రీ ఒక బిడ్డకు జన్మనిచ్చినప్పుడు, కొంతకాలముపాటు - అనగా ఒకవేళ ఆ బిడ్డ మగశిశువు అయితే ఏడు దినములు ఆడ శిశువు అయితే పదునాలుగు దినములు ఆమె

అపవిత్రముగా ఉంటుంది. ఆ పిమ్మట ఆమె "రక్తశుద్ధి దినములు" అనే మరొక కొన్ని దినములకాలము, ఆమె పవిత్రమైనదిగా ఎంచబడుటకు ముందు ఆమె వేచి ఉండవలసి ఉంటుంది.

"కుష్ఠుపొడ" వంటిదిగా పిలువబడునటువంటి ఒక వ్యాధిని గూర్చి 13 మరియు 14 అధ్యాయములు మాట్లాడుతున్నవి. బహుశ, ఈ అధ్యాయములలో చర్చించబడిన రోగము (లేదా రోగములు) నేటికాలములో మనకు "కుష్ఠు"గా తెలిసిన రోగమునకు మాత్రమే పరిమితమైనది కాదు. కానీ, ప్రతివిధమైన చర్మవ్యాధి లేదా తెగులును గూర్చి ఇది మాట్లాడుతుంది. ఈ వాక్యభాగము సాధారణ అంశాన్ని గూర్చి మాట్లాడుతుంది, ప్రతివిధమైన చర్మవ్యాధి ఒకరిని అపవిత్రులుగా చేస్తుంది అని సూచిస్తుంది.

ఒకరు చర్మవ్యాధికి గల లక్షణములలో దేనినైనా కలిగియుండినట్లయితే ఏమి చేయాలో అనేది 13వ అధ్యాయము విపులముగా వివరిస్తుంది. అతడు యాజకుని వద్దకు తేబడాలి, తరువాత ఆ బలహీనతను పరీక్షించే బాధ్యత యాజకుని కుండినది. తన పరీక్షలో తనకు సహాయము చేయుటకు ఆ యాజకునికి వివరణాత్మకమైన నిర్దేశములు కూడా ఇవ్వబడినవి. సాధారణముగా, ఒకని చర్మముపై గల పొడవంటి మచ్చను "కుష్ఠు"గా పరిగణించాలా వద్దా అనే విషయముపై యాజకుడే నిర్ణయించేవాడు; ఒకవేళ అది కుష్ఠు అయితే, ఆ చర్మవ్యాధి గలవాడు వారము రోజుల పాటు వేరుగా ఉంచబడాలి. తరువాత వాడు యాజకుని వద్దకు వస్తాడు, ఆ యాజకుడు మరలా తనను పరీక్షిస్తాడు. చర్మముపై ఉన్న ఆ మచ్చ పోయినట్లయితే, అతడు పవిత్రుడుగా ప్రకటించబడతాడు. లేనియెడల, ఆ పొడ వ్యాపించి మరింత క్షీణించినట్లయితే, వాడు ఆఖరుకు పాళెమునకు వెలుపలనే ఉండవలసి ఉండేది. ధర్మశాస్త్రము ఈ క్రిందివిధముగా చెప్తుంది,

> ఆ పొడగల కుష్ఠురోగి వస్త్రములను చింపివేయవలెను; వాడు తల విరియబోసికొనవలెను; వాడు తన పైపెదవిని కప్పుకొని - అపవిత్రుడను అపవిత్రుడను అని బిగ్గరగా పలుకవలెను. ఆ పొడ వానికి కలిగిన దినములన్నియు వాడు అపవిత్రుడైయుండును; వాడు అపవిత్రుడు గనుక ప్రత్యేకముగానే నివసింపవలెను; వాని నివాసము పాళెమునకు వెలుపల ఉండవలెను (13:45, 46).

వాటిపై "కుష్ఠుగలిగినది అనే ముద్ర" ఉన్న వస్త్రములను గూర్చిన నిర్దేశములు కూడా ఈ రెండు అధ్యాయములు ఇస్తున్నాయి. ఒకవేళ వస్త్రముపై ఇటువంటి ఒక ముద్ర ఉండి ఉంటే, ఏడు దినములు దానిని ప్రక్కన పెట్టేయాలి. ఆ తరువాత, ఆ పొడ అలాగే ఉండి వ్యాపించి ఉంటే, ఆ వస్త్రమును దహించివేయాలి. ఇంటిపై "కుష్ఠుగలిగినదనే ముద్ర" ఉన్న కొన్ని ఇండ్లను గూర్చిన నిర్దేశములను కూడా ఈ నిబంధనలు మాట్లాడుతున్నాయి - బహుశ పొడ లేదా తెగులు వంటిదానితో అపవిత్రపరచబడిన ఇంటిని గూర్చి మాట్లాడుతుండవచ్చు. ఆ ఇంటిని కూడా వదిలివేయాలి; ఆ "కుష్ఠు"ను కనుగొనిన రాళ్ళను తీసివేసి వేరేవాటిని అక్కడ అమర్చాలి. ఒకవేళ ఇదేదీ సమస్యమును పరిష్కరించకుంటే, ఆ ఇల్లు అపవిత్రమైనదిగా ప్రకటించబడి పెకిలింపబడవలసి ఉంటుంది.

పురుషులకు మరియు స్త్రీలకు తమ శరీరములలో కలిగే స్రావములను గూర్చి 15వ

అధ్యాయము నిర్దేశములను ఇస్తుంది. అట్టి స్రావములు ప్రజలను అపవిత్రపరచి, వారి శరీరములు ముట్టినదేదైనా కూడా అపవిత్రమయ్యేది.

సారాంశములో, పవిత్రత అనేది ఒక వ్యక్తిలోని సాధారణమైన మరియు కోరదగిన ఒక స్థితి. "అపవిత్రులు"గా ఉండుట యొక్క ప్రాధాన్యతను గూర్చి ఈ ఐదు అధ్యాయముల క్లుప్త సమీక్ష మనలను ఒప్పించాలి. కొన్ని జంతువులు, కొన్ని చేపలు, కొన్ని పక్షులు, కొన్ని కీటకములు, మరియు "పరాకు జీవరాశులు" అపవిత్రములైయున్నవి. స్త్రీలు శిశువుకు జన్మనిచ్చునప్పుడు వారు అపవిత్రులు అయ్యేవారు. శరీర కుష్ఠుపొడగా అగుపించే దానివలన తాకబడిన దుస్తులు అపవిత్రములు, ఇండ్లు కూడా అపవిత్రమైనవి కావచ్చు. శరీరములో స్రావములు గల స్త్రీపురుషులు కూడా అపవిత్రులు కాగలరు.

## అపవిత్రత యొక్క లక్షణములు ఏమి?

1. అపవిత్రత యొక్క ఒక విశిష్టమైన లక్షణము అది అంటువ్యాధుల వలెనే "అంటు" కలిగినది. పవిత్రత అనేది అంటు వంటిది కాదు, కాని అపవిత్రత మాత్రము అంటే. బలహీనునిగా ఉన్న ఒకని మరొకడు దర్శించినట్లయితే, తన ఆరోగ్యము ఆ బలహీనుని యొక్క ఆరోగ్యమును బాగుచేయలేదు. కాగా, అంటువ్యాధి వంటిది గల ఒకడు ఆరోగ్యవంతుడైన మరొకని దర్శించినట్లయితే, ఆ వ్యాధిని ఇతరులకు సోకింపజేయగలడు. క్రిములు ఇతరులకు వ్యాపించినట్లుగానే, చనిపోయిన ఒక జంతువును ముట్టుకొనే ప్రతిఒక్కరిని ప్రతిదానిని అది అపవిత్రపరచగలదు. అపవిత్రమైన శారీరక స్రావము ముట్టు ప్రతిదీ కూడా అపవిత్రపడగలదు, అలాగే అది ముట్టుకొనిన వస్తువును ముట్టుకొనిన ఎవరైనా కూడా అపవిత్రులు అయ్యేవారే.

2. జీవులలో కొన్ని విధములైనవి అపవిత్రములు, కాని మానవులలో ఏ విధమైనవారు కూడా అపవిత్రులు కారు. ఒకానొక సమయములో భారతదేశములో "పరయులు" లేదా "అంటరానివారు"గా పరిగణింపబడే ఒక తెగవారు ఉండేవారు. వారు ఏ కులమునకు కూడా చెందినవారు కారు మరియు సమాజములోని అందరిచే వెలివేయబడినవారు. పరిశుద్ధ గ్రంథములోని పదజాలమును ప్రయోగిస్తే, వారిని మనము "అపవిత్రులు"గా పిలవవచ్చు. మోషే ధర్మశాస్త్రము పరిధిలో ఈ విధమైన మానవజాతి అంటూ ఏదీ లేదు. మారుమనస్సులేని ఒక అన్యునితో వివాహము నిషిద్ధమైనదైనప్పటికీ, అన్యజనులతో కలిసి ఉండడం అనేది నిషిద్ధం అయితే కాదు. యేసు యొక్క దినములో కొందరు యూదులు ధర్మశాస్త్రమును అపార్థము చేసికొని అన్యజనులు, ప్రభావములో అపవిత్రులుగా పరిగణింపబడియున్నారు గనుక వారితో సంప్రదింపులను నిషేధిస్తుంది అని అనుకొన్నారు (చూడండి అపొ. 10:28); కాని మోషే యొక్క ధర్మశాస్త్రము అట్టి ఆలోచనను మాత్రము బోధింపలేదు.

3. అపవిత్రత అనేది పాపము కాదు కాని ఆచారసంబంధమైన శుద్ధీకరణ మాత్రము జరగాలి. అపవిత్రులుగా ఉండుటను మరియు పాపులుగా ఉండుటను అనే ఈ రెండు స్థితులను పాత నిబంధన ఒకే విధముగా పరిగణించదు. బిడ్డను కనిన ఒక ఇశ్రాయేలీయురాలైన స్త్రీ అపవిత్రమైనది, కాని జన్మనిచ్చుటలో పాపము అనేది ఏమీ

లేదు. ఈ నియమములు నైతికమైన లేదా ధర్మసంబంధమైన శుద్ధతకు సంబంధించినవి కావు; అవి ధర్మసంబంధమైన లేదా ఆచారసంబంధమైన శుద్ధతను గూర్చి మాట్లాడుతున్నవే.

పవిత్రత మరియు అపవిత్రతకు సంబంధించిన ఈ నియమములను ఒక క్లబ్ లేదా ఒక పౌర సంస్థకు పోల్చి చూడవచ్చు. అట్టి ఒక సమూహమునకు సాధారణంగా తమ సభ్యులు ఆయా సమావేశములలో పాటించవలసిన కొన్ని నియమములు ఉంటాయి. సమావేశములకు ఒక విధమైన టోపీని లేదా ఒకేవిధమైన వస్త్రధారణను వారు వాడవచ్చు, ప్రత్యేకమైన కరచాలనముతో ఒకరినొకరు శుభవచనములు పలుకుకొనవచ్చు, లేదా ఇతర సభ్యులను ఒక ప్రత్యేకమైన విధములో సంబోధించవచ్చు. ఆ ఆచార సంబంధమైన ఆంక్షలను పాటించడంలో విఫలమైతే దానిని పాపముగా పరిగణించరు కాని దానికి కొన్ని పర్యవసానములు ఉంటాయి. ఉదాహరణకు, నియమములను ఉల్లంఘించేవారికి కేటాయించబడిన స్థానములో ఒకరిని కూర్చోబెట్టవచ్చు. ఒక విధముగా చూస్తే, ఆ సంస్థ యొక్క ఆచారములను ఉల్లంఘించినందుకు ఈ సదరు వ్యక్తి “అపవిత్రుని”గా పరిగణింపబడ వచ్చు, కాని అతడు ధార్మికమైన లేదా నైతికమైన నియమములలో దేనినీ కూడా ఉల్లంఘించి ఉండడు.

ఇదే విధముగా, పాత నిబంధన ఆధీనములో ఒకరు జీవిస్తూ ఉంటే ధార్మికమైన లేదా నైతికమైన తప్పిదములను దేనినీ కూడా చేయకుండానే వారు అపవిత్రులు కావచ్చు. తన సొంత తప్పిదము ఏమీ లేకున్నను ఇలా జరిగే అవకాశము ఉంది. కాబట్టి, పాపము చేసినవారిగా ఒకరు పరిగణింపబడ కుండానే ఒకరు అపవిత్రులుగా పరిగణింపబడగలరు.

4. అపవిత్రతకు ధర్మశాస్త్రము పరిష్కారమును కూడా అందించింది. అపవిత్రుడైన సదరు వ్యక్తిచే చేయబడవలసిన పనులను ధర్మశాస్త్రము స్పష్టపరుస్తుంది. అపవిత్రులైన వారు మరలా పవిత్రులుగా చేయబడుటకు గాను చేయవలసిన నిబంధనలను అది ఇస్తుంది. సాధారణంగా, శుద్ధులుగా మరలా అవ్వాలంటే కొంత సమయము గడవవలసి ఉంటుంది. చిన్న చిన్న విషయములలో, “సాయంత్రము వరకు” ఒకరు అపవిత్రులుగా ఉంటారు, అంటే, మిగిలిన దినమంతయు. మరింత ప్రత్యేకమైన సందర్భములలో, ఒకరు దీర్ఘకాలముపాటే అపవిత్రునిగా ఉంటాడు - ఏడు లేదా పదునాలుగు దినముల వరకు. వ్యక్తిగత అపవిత్రత విషయములో, మరలా పవిత్రులుగా అవ్వాలంటే ఒకడు తననుతాను కడుగుకోవాలి మరియు కొన్నిసార్లు తన వస్త్రములను ఉదుగుకోవాలి. దీనికి తోడు, పవిత్రునిగా గుర్తింపబడడం అంటే ప్రత్యక్ష గుడారములోని బలిపీఠముపై బలిని అర్పించవలసిన అవసరత కూడా ఉంటుంది. దీనికి ఆ అర్పణలను అంగీకరించి బలులను బలిచ్చే యాజకుని యొక్క అవసరత కూడా ఉంటుంది. కొన్నిసార్లు, సదరు వ్యక్తి మరలా పవిత్రునిగా ప్రకటింపబడుటకు మునుపు యాజకుడు అధికారికమైన ప్రకటన కూడా చేయవలసి ఉంటుంది.

5. అపవిత్రత అనేది పాపమునకు దారి తీయవచ్చు. అపవిత్రునిగా అవడం అనేది పాపము చేయడము వంటిది కాకపోయినప్పటికీ, రెండు విధములుగా అపవిత్రత అనేది పాపము చేయుటకు సందర్భము కాగలదు. మొదటిగా, అపవిత్రుడైన వాడు పరిశుద్ధమైనదిగా పరిగణింపబడు దేని వద్దకైనను రాకూడదు. ఉదాహరణకు, అతడు

అపవిత్రునిగా ఉన్నప్పుడు ప్రత్యక్షగుడారము యొక్క ఆవరణములోనికి ప్రవేశించినట్లయితే, అతడు పాపము చేసినవాడు మరియు శిక్షార్హుడు. రెండవదిగా, అపవిత్రమైన ఒకడు తిరిగి పవిత్రునిగా అగుటకు దేవుడు నియమించిన నియమములను పాటించుటలో ఉద్దేశపూర్వకముగా విఫలమైతే, అప్పుడు అతడు పాపము చేసినట్లే. అతడు కూడా ధర్మశాస్త్రము విధించే శిక్షకు అర్హుడే.

## అపవిత్రత విషయములో దేవుడు ఇచ్చిన న్యాయవిధులకు గల కారణములేమి?

దేవుని దృష్టిలో "అపవిత్రత" అనేది దేవుని పరిశుద్ధమైన వాటిని అపవిత్ర పరచగలదు గనుక, అట్టి పరిశుద్ధమైన వాటిని అపవిత్రపరచకుండా దేవుడు కొన్ని నిబంధనలను ఇచ్చాడు. "ఇశ్రాయేలీయులు తమ మధ్యనుండు నా నివాస స్థలమును అపవిత్రపరచునప్పుడు వారు తమ అపవిత్రతవలన చావకుండునట్లు వారికి అపవిత్రత కలుగకుండ మీరు వారిని కాపాడవలెను" అని లేవీయకాండము 15:31 సెలవిస్తుంది. అపవిత్రతను గూర్చిన నిబంధనలు ఇశ్రాయేలీయులను కాపాడి దేవుని పరిశుద్ధమైన ప్రత్యక్ష గుడారములోనికి వచ్చునప్పుడు వారిని చావకుండా అవి కాపాడాయి.

నిశ్చయముగా, ఈ నిబంధనలు ఇశ్రాయేలీయుల ఆరోగ్యమునకు మరియు సంపూర్ణతకు దోహదపడ్డాయి (నిర్గమ. 15:26; ద్వితీ. 7:15). పవిత్రమైన జంతువులను మరియు చేపలను మరియు పక్షులను భుజించడం అనేది జాబితాలో చేర్చబడిన అపవిత్ర జీవులను భుజించుటకంటే ఇశ్రాయేలీయులకు మరింత ఆరోగ్యదాయకంగా ఉండేది. ఇంకా చూస్తే, నిస్సందేహముగా ఆరోగ్యకరమైన వాతావరణమును ఉత్పన్నం చేసే కడుగుట అనేదానిపై ఈ నియమములలో మరింత ఉద్ఘాటన ఉంచబడింది. ఇదే విధముగా, రోగగ్రస్థులుగా అనిపించే ప్రజలను (మరియు వస్తువులను) వెలివేసి ఉంచడం యొక్క ఆరోగ్య ప్రయోజనాలు కూడా సుస్పష్టములే. అనేకానేకమైన నిబంధనలకు ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కుడా ఉన్నాయని చెప్పబడింది. చరిత్రలో దేవుడు తన ప్రజల నుండి కోరే ఏ విధమైన ఆంక్షలైనా సరే వారి పాలిట అవి మంచివే అని మనము అనుకొనవచ్చు.

తన ప్రజలను ఇతర ప్రజల నుండి వ్యత్యాసపరచుటకు దేవుడు అపవిత్రతను గూర్చిన ఈ నిబంధనలను ఇచ్చి ఉంటాడని మనము అనుకొనవచ్చు. తరువాత సంవత్సరములలో, ఇట్టి నిబంధనలకు (ప్రత్యేకముగా ఆహారమును గూర్చిన నిబంధనలకు) వారి విధేయత ఇతరులతో పోల్చితే యూదులను ఒక "ప్రత్యేకమైన ప్రజలు"గా చేసింది.[12] ఇంకా చూస్తే, ఈ నిబంధనలలో కొన్నింటికి, అనగా లైంగిక సంబంధములను మరియు చావును గూర్చిన నిబంధనలకు, వారి విధేయత వలన వారు జీవిస్తున్నప్పుడు చుట్టునున్న ప్రజలు అనుసరించిన అన్యదేవతల ఆరాధనలోని పాపపూరిత ఆచారములలో వారు పాలుపొందుటకు వీలులేకుండా పోయేది.[13]

అపవిత్రతను గూర్చిన ఈ నిబంధనలన్నిటినీ దేవుడు ఇచ్చుటకు సరైన కారణములు మనకు తెలియదు కాని, ఆయన ఈ న్యాయవిధులను ఇచ్చాడు మరియు

ఇశ్రాయేలీయులు వీటిని అనుసరించవలసినవారిగా ఉన్నారు అని మాత్రము మనకు తెలుసు. పవిత్రత మరియు అపవిత్రతను గూర్చిన ఈ నిబంధనలను దేవుడు ఇశ్రాయేలునకు ఎందుకు ఇచ్చాడో మనకు పూర్తిగా అర్థమైనప్పటికీ కూడా, ఈ నియమములను నేటికాలములో అన్వయింపజేయుటకు వాటి అన్వయమును గూర్చిన ప్రశ్నలను మనము అడగవలసే ఉంటుంది.

## అపవిత్రతను గూర్చిన నిబంధనలు

## నేటికాలములో మనకెలా వర్తిస్తాయి?

మనము పాతనిబంధనను చదువునప్పుడు, "ఇది నాకెలా వర్తిస్తుంది?" అని మనము అనుకొంటూ ఉండవచ్చు. మోషే యొక్క ధర్మశాస్త్రము తీసివేయబడి మరెన్నడును దాని నియమములు మనకు నేరుగా వర్తించకుండా చేయబడి ఉండగా (కొలస్సీ. 2:14), పాతనిబంధనను చదవడం అనేది క్రైస్తవులకు లాభదాయకమైనదే (రోమా. 15:4; 1 కొరింథీ. 10:11; 2 తిమోతి 3:16, 17) అని మనము గుర్తించాలి. కాబట్టి, అపవిత్రతకు సంబంధించిన ఇవ్విధమైన వింత నియమముల నుండి కూడా మనకు సహాయకరమైనదేదైనా కనుగొనుటకు మనము ఆశించాలి. వీటి నుండి మనము ఏమి నేర్చుకొనగలము?

### మనము ఏమి నేర్చుకొనకూడదు

ఆరంభించుటకు, వీటి నుండి మనము నేర్చుకొనకూడని వాటిని గమనిద్దాము: ఇశ్రాయేలీయులకు అపవిత్రములుగా ఎంచబడిన విషయములు నేడు మనకు కూడా అపవిత్రమైనవే అని మాత్రము మనము ఎప్పటికీ ఊహించకూడదు. పాతనిబంధన తీసివేయబడినది అని క్రొత్తనిబంధన చెప్తుంది (ఎఫెసీ. 2:15).[14] ఫలితముగా, దాని యొక్క నియమములలో ఏదీ కూడా, అంటే అపవిత్రత మరియు పవిత్రతకు సంబంధించిన నియమములతో సహా, క్రైస్తవ యుగములో జీవించుచున్న మనకు నేరుగా వర్తింపబడజాలవు.

ఈ యుగములో దేవుడు పవిత్రమైన మరియు అపవిత్రమైన వస్తువుల మధ్యలో పాతనిబంధనలో ఇవ్వబడిన వ్యత్యాసమును దేవుడు చెరిపివేసేసాడని క్రొత్త నిబంధన చెప్తుంది. యేసు "ఆహార పదార్థములన్నిటినీ పవిత్రమైనవిగా ప్రకటించాడు" అని మార్కు 7:19 చెప్తుంది. రోమాలోని క్రైస్తవులు మాంసమును తినాలో వద్దో అనే చర్చలో (అంటే అమ్మకమునకు దొరికే మాంసము విగ్రహములకు అర్పించబడినది గనుక అపవిత్రమైనదిగా ఉన్న కారణాన) భాగముగా పౌలు వ్రాస్తూ, "సహజముగా ఏదియు నిషిద్ధము కాదని నేను ప్రభువైన యేసునందు ఎరిగి రూఢిగా నమ్ముచున్నాను" అని అంటున్నాడు (రోమా. 14:14).

మొదటిసారి పేతురు అన్యజనులకు సువార్తను ప్రకటించాలని దేవుడు ఆశించినప్పుడు, దేవుడు ఆయనకు "చతుష్పాద జంతువుల మరియు భూమిపై ప్రాకు జంతువులు మరియు ఆకాశ పక్షులను" గూర్చిన దర్శనమును చూపించాడు.

పేతురుతో దేవుడు, "నీవు లేచి చంపుకొని తినుమని" చెప్పాడు. అందుకు పేతురు, "వద్దు ప్రభువా, నిషిద్ధమైనది అపవిత్ర మైనది ఏదైనను నేనెన్నడును తినలేదని చెప్పాడు." అప్పుడతడు "దేవుడు పవిత్రము చేసినవాటిని నీవు నిషిద్ధమైన వాటినిగా ఎంచ వద్దని" చెప్పబడ్డాడు (అపొ. 10:12-15). ఈ దర్శనము యొక్క ఉద్దేశము అన్యజనులను "అపవిత్రులు"గా పేతురు ఎంచకుండా ఉండునట్లు ఆయనకు బోధించడమే; యూదులకు సువార్త ప్రకటింపబడినట్లుగానే వారు కూడా సువార్త ప్రకటింపబడాలి. అయినప్పటికీ, లోకములోని జీవరాశులకు మధ్య దేవుడు ఎన్నటికినీ ఎటువంటి వ్యత్యాసమును చూడడు అని కూడా ఈ దర్శనము బోధిస్తుంది. ఎవరు కూడా అపవిత్రులు కారు. వాటిలో ఏదైనా, ఆఖరుకు ధర్మశాస్త్రములో అపవిత్రమైనవిగా ఎంచబడినవి కూడా, చంపబడి తినబడుటకు అర్హమైనవే.[15]

కాబట్టి, అపవిత్రతను గూర్చిన నిబంధనలలో ఏదీ కూడా మనకు వర్తించవు అని నేటి క్రైస్తవులు చెప్పవచ్చు. మనము పందిమాంసమును తినవచ్చునా? తినవచ్చు! పొలుసులు లేని చేపలను మనము తినవచ్చునా? తినవచ్చు! ప్రసవము లేదా "శారీరక స్రావము" ఒకరిని ఆచారపరమైన అపవిత్రునిగా చేస్తుందా? లేదు! అపవిత్రతను గూర్చిన నిబంధనలు ఎంతమాత్రము వర్తించవు.

## మనము ఏమి నేర్చుకోవాలి

ఈ నిబంధనలను మనము వాస్తవికమైన దృక్పథములో కూడా చూడవచ్చు. అపవిత్రతను గూర్చిన మోషే ధర్మశాస్త్రపు నిబంధనల నుండి కొన్ని పాఠములను మనము గమనించుదాము.

1. ఆహారమునకు సంబంధించినంత వరకు అపవిత్రత నియమములు వర్తించవు, కాని ఇతర క్రైస్తవుల ప్రయోజనార్థం ఈ నియమములలోని కొన్నింటిని క్రైస్తవులు అనుసరించవచ్చును. కనీసము, క్రొత్త నిబంధన కాలములో ఇట్టి సిద్ధాంతము అవసరమైయుండినది. "సహజముగా ఏదియు నిషిద్ధము కాదని" అతనికి తెలుసని పౌలు చెప్పిన తరువాత, "అయితే ఏదైనను నిషిద్ధమని యెంచుకొనువానికి అది నిషిద్ధమే" అని అన్నాడు (రోమా. 14:14). ఫలితముగా, ఎట్టి మాంసమునైనా తినవచ్చునని - అది ఏదైనా సరే ఎక్కడ కొనుగోలు చేసినదైనా సరే లేదా అది ఎలా వధించబడినదైనా సరే - గుర్తించే క్రైస్తవులు తాము సదరు మాంసమును తినుట వలన తోటి సహోదరునికి అభ్యంతరము కలుగుతున్నయెడల దానిని తినవద్దని బ్రతిమాలాడు (రోమా. 14:20, 21). నేడు, కొన్ని ఆహారములు అపవిత్రమైనవని ఒక సహోదరుడు నమ్మినయెడల, అతడు దానిని తినకుండా మానిపేయాలి. వాటిని తినడమే తప్పు కాకపోయినప్పటికీ, తన మనసాక్షిని నొప్పించడం అనేది అతనికి మంచిది కాదు. ఇంకా చూస్తే, ఆ కార్యము తప్పు అని కాక, మన సహోదరుడు అభ్యంతరపడకుండునట్లు మనము అదే పనిని మరలా చేయకుండా జాగ్రత్తపడాలి.

2. అపవిత్రతను గూర్చిన నిబంధనలు నేడు మనపై విధిగా ఉండకపోయినప్పటికీ, ప్రతి యుగములలోని ప్రజలకు సహాయకరమైన లేదా ఆరోగ్యకరమైన కొన్ని ప్రయోగములను వాటిలో కొన్ని మనకు సూచించవచ్చు. మనలో

చాలామంది మనము లేదా అవి మలినమైన తరువాత మన చేతులను లేదా బట్టలను శుభ్రము చేసుకుంటాము. నిజానికి, లేవీయకాండములో ఇవ్వబడిన నిబంధనల కారణంగా మనము వాటిని చేయము కాని ఆ న్యాయవిధులచే కోరబడుతున్న నియమములు మంచి అర్థముగలవి గనుక చేస్తున్నాము. ఇదే విధముగా, అంటువ్యాధులుగల ప్రజలను మనము వేరుపరుస్తాము. ఇతర కొన్ని నియమములకు మనము కొంత మనసు పెడితే ఆరోగ్యకరమైన జీవితమును గూర్చి బహుశ మనము కొంతైనా నేర్చుకొనవచ్చు.

3. అపవిత్రతకు సంబంధించిన నియమములను క్రొత్తనిబంధనలోని నియమములకు సాదృశ్యకముగా పరిగణించి దానిని అన్వయించవచ్చును. ఈ నియమములు ఆచార సంబంధమైన అపవిత్రతను లేదా అపరిశుభ్రతను నిషేధించడం లేదు; పాపము వలన కలిగే ఆత్మ సంబంధమైన అపవిత్రతను నిషేధిస్తున్నాయి. ఆచారపరమైన శుద్ధతను కలిగి ఉండమని క్రొత్తనిబంధన క్రైస్తవులను కోరడం లేదుకాని, నైతికమైన పవిత్రత కలిగి ఉండాలని మనలను కోరుతుంది. పౌలు వ్రాస్తూ, "పవిత్రునిగా ఉండునట్లు చూచుకొనుము" అని అన్నాడు (1 తిమోతి 5:22; KJV). NASB అనువాదములో, "పాపము నుండి నిన్ను దూరముగా ఉంచుకో" అని ఉంది. కొరింథీయులకు వ్రాస్తూ, "ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసి కొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము" అని అంటున్నాడు (2 కొరింథీ. 7:1). "తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే" అని యాకోబు వ్రాసాడు (యాకోబు 1:27). "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు" అని యోహాను వ్రాసాడు (1 యోహాను 2:15).

ఇశ్రాయేలు వలెనే సంఘము కూడా "పరిశుద్ధ జనమే"నని మనము జ్ఞాపకముంచుకోవాలి. దేవునికి "పరిశుద్ధమైన జనము"గా నేడు అపవిత్రత నుండి విముక్తి నొందునట్లు మనము ప్రయత్నించాలి, మనలను మరియు మనము ఉన్న సంఘమును కూడా పాపవిముక్తముగా ఉంచునట్లు చూచుకోవాలి. ఎలా చేయగలము? మనము చెప్పదానిని లేదా చేసేదానిని "ఇది పాపములోనికి నడిపిస్తుందా? ఇది అపవిత్రమైనదా మరియు అపరిశుద్ధమైనదా? అపవిత్రమైన ఆలోచనలకు మరియు అపవిత్రమైన క్రియలకు ఇది తావునిస్తుందా?" అనే ప్రశ్నలు అడుగుకొని పరీక్షించుకొనుట ద్వారా మనమది చేయగలము. క్రైస్తవులముగా, మనము వాడే పదాల విషయములో, ధరించే వస్త్రముల విషయములో, వెళ్లే స్థలముల విషయములో, మన స్నేహితుల విషయములో, మనము చదివేవాటి విషయములో, మనము చూసేవాటి విషయములో, కాలక్షేపం కొరకు మనము చేసే పనుల విషయంలో, మనము త్రాగేవాటి విషయములో జాగ్రత్త కలిగి ఉండాలి. వీటిలో ఏదైనా మనలను శోధనలోనికి మరియు పాపములోనికి నడిపించకుండా మనలను మనము కాపాడుకోవాలి. మనము శుద్ధులముగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు, "లోకమాలిన్యము అంటకుండా"

ఉండునట్లు చూచుకోవడం అనేది మన పనియే.

నేడు, "పవిత్రమైన" మరియు "అపవిత్రమైన" ఆహారముల విషయములో వ్యత్యాసమును చూడవలసిన అవసరము మనకు లేదు. మనము తినే ఆహారముల విషయములో మరింత శ్రద్ధ కలిగి ఉండవలసిన అవసరత లేదు, కాని మనము ఆలోచించే ఆలోచనలు మరియు ఊహల విషయములో జాగ్రత్తగా ఉండాలి. నీలిచిత్రములను "ఆరగించే"వాడు యజమానుడు తన పని నిమిత్తము వాడుకొనుటకు అర్హమైన పవిత్రముగా మరియు పరిశుద్ధమైన పాత్రగా ఉండలేడు. మన మనస్సులు వస్తుపరమైన గమనములతో బిగుసుకొనిపోతే లేదా పగ కొరకు ఆశిస్తే, తన మహిమార్థమై దేవుడు మనను వాస్తవికముగా వాడుకొనలేడు. మన మనస్సులలోనికి ఏమి తీసుకుంటున్నామో అనేదాని విషయములో మనము జాగ్రత్తగా ఉందుము. మంచివైన మరియు రమ్యమైన విషయములను గూర్చియే ఆలోచన చేతుము (ఫిలిప్పీ. 4:8).

## ముగింపు

లేవీయకాండము పరిశుద్ధతను గూర్చినది. పరిశుద్ధమైన జనముగా, రక్తముచే కడుగబడి అపవిత్రత నుండి విముక్తిగల జనముగా ఉండుటకు దేవుడు ఇశ్రాయేలును పిలిచాడు. ఇదేవిధముగా, నేటి కాలములో తన ప్రజలమైన మనము కూడా క్రీస్తు రక్తము ద్వారా కడుగబడి పాప మాలిన్యము నుండి విముక్తి నొందిన జనముగా ఉండుటకు దేవుడు మనయెడల ఆశ కలిగి ఉన్నాడు.

"పాపము చేయకుండా ఉండడం చాలా కష్టమే" అని ఒకరు అనవచ్చు. ఇది నిజమే; నిజానికి మనమంతా పాపము చేస్తాము (రోమా. 3:23; 1 యోహాను 1:8, 10). పాపము అనేది దుర్వార్త, కాని శుభవార్త అనేది కూడా ఒకటి ఉంది. మోషే ధర్మశాస్త్రము క్రింద అపవిత్రులైన వారు తిరిగి పవిత్రులుగా అగుటకు దేవుడు ఏర్పాట్లు చేసిన విధముగానే, పాపము వలన మనము అపవిత్రులుగా అయినట్లయితే ఆ పాపము నుండి క్షమింపబడుటకు దేవుడు మార్గమును ఏర్పాటు చేసాడు. ఆ మార్గమే క్రీస్తు (యోహాను 14:6). ఆయనే మధ్యవర్తి మరియు క్రొత్తనిబంధన యొక్క ప్రధాన యాజకుడు (1 తిమోతి 2:5; హెబ్రీ. 8:1, 6). తండ్రితో మన నిమిత్తము ఆయన విజ్ఞాపన చేస్తున్నాడు (హెబ్రీ 7:25). "నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు" అని యోహాను చెప్పాడు (1 యోహాను 2:1). ఆయన నామములో మనము కడుగబడి, పరిశుద్ధపరచబడి నీతిమంతులముగా చేయబడుచున్నాము (1 కొరింథీ. 6:11).

కాగా, పాతనిబంధన కాలములలో వలెనే, పవిత్రులుగా చేయబడుటకు ప్రజలు కూడా కొంత చేయవలసి ఉంది. క్రైస్తవులు కానివారు క్రీస్తు నందు విశ్వాసముంచి బాప్తిస్మము పొందుట ద్వారా సువార్తకు విధేయులగునట్లు పిలువబడుచున్నారు (మార్కు 16:16). క్రైస్తవులు అయినవారు మాత్రము తమ పాపములను ఒప్పుకొని వాటినిమిత్తమై పశ్చాత్తాప పడాలి (అపొ. 8:22; 1 యోహాను 1:9 చూడండి). మోషే

కాలములో, అపవిత్రుడైన వాడు నీటితో తననుతాను శుభ్రపరచుకోవాలి. క్రొత్త నిబంధన కాలములో, పాపము నుండి కడుగబడుటకు, దేవుని గొఱ్ఱెపిల్ల రక్తములో మనము కడుగబడాలి. దేవుడు నీ నుండి ఆశించుచున్న దానిని నీవు చేసినట్లయితే ఆయన రక్తము నీకు కూడా అందుబాటులో ఉంటుంది. నీవు అపవిత్రునిగా ఉన్నావా? నీవు "గొఱ్ఱెపిల్ల రక్తములో కడుగబడితే" నీవు పవిత్రుడవౌతావు. Coy D. Roper

---

సూచనలు

[1]లేవీయకాండము యొక్క కయాస్మస్ (A//D మరియు B//C) నిర్మాణము Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 217లో చర్చించబడినది. [2]Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 77. [3]"ప్రవాహము" ("ధార"; KJV)గా అనువదింపబడిన హెబ్రీ పదము వచనము 3లో ఇవ్వబడిన సమస్య లాంటిదానిని సూచిస్తుంది. "ఈ పదము (హెబ్రీ. *rār*) హెబ్రీ బైబిల్ లో ఎక్కడా కూడా లేదు, కాని *rîr* అనే క్రియావాచకమునకు అనుసంధానముగా ఉంది, దీని అర్థము 'రసము వలె' లేదా 'జొల్లు' వలె (*చూడండి* 1 సమూ. [21]:13; యోబు 6:6)" (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 160). [4]ప్రాచీన కాలములలో నుండే, ఈ బలహీనతను గనేరియా వ్యాధిగా అర్థము చేసుకొనేవారు. (Josephus *Wars* 6.9.3.) [5]ఉదాహరణకు "డయేరియా అనేది నేటికి కూడా సమీప తూర్పు ప్రాంతములో ప్రసిద్ధమే మరియు కొన్నిసార్లు అనేక ఇతర తీవ్రమైన వ్యాధులకు లక్షణము" అని R. Laird Harris అని గమనించాడు. ఈ వాక్యభాగములోని "నిషేధములు" ఎక్కువశాతము బలహీనతకు సంబంధించిన దానికంటే కూడా "డయేరియాకే ఎక్కువగా సంబంధించినట్లు" తెలుస్తుంది. (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 586.) ఈ వాక్యములో "శరీరము"గా అనువదించబడిన మాటకు "మాంసము" అనే అర్థము కూడా వస్తుంది మరియు ఇది పురుషునికి లేదా స్త్రీకి కూడా వర్తించేదిగా ఉంటుంది; కాబట్టి, Harris ప్రకారముగా, ఈ వాక్యభాగము స్త్రీపురుషులిరువురికి కూడా వర్తిస్తుంది. అయినప్పటికీ, ఈ భాగము యొక్క నిర్మాణము మరియు అంశమును బట్టి చూస్తే ఈ భాగము కేవలము పురుషులకే అదియు వారి లైంగిక అవయవముల నుండి వెలువడే స్రావమును గూర్చే మాట్లాడుతున్నట్లుగా అనిపిస్తుందనే వాదన చేస్తున్నట్లుగా ఉంది. కాబట్టి, ఇక్కడ డయేరియా అనే అర్థము ఇక్కడ వస్తుండడం సాధ్యము కాదు, ఎందుకంటే ఆ రుగ్మత స్త్రీపురుషులిరువురిని కూడా ప్రభావితము చేస్తుంది మరియు అది పురుషుని లైంగిక జీవితమునకు సంబంధించినది మాత్రము కాదు. [6]Warren W. Wiersbe, *Be Holy* (Wheaton, Ill.: Victor Books, 1994), 65. [7]Wenham, 223-24. [8]హెబ్రీ వాక్యములో, "ప్రత్యక్షగుడారము"ను అక్షరాలా "గుడారము" లేదా "నివాస స్థలము"గా చెప్పవచ్చు (NAB; NJB చూడండి). George A. F. Knight 31వ వచనములోని "ప్రత్యక్షగుడారము"ను మానవశరీరముతో పోల్చాడు: "ఈ నియమములన్నిటికి గల ముఖ్య కారణము, 31వ వచనములో చెప్పబడినట్లుగా, దేవుడు సృష్టించి మనకు పరిశుద్ధమైనదిగా దేవునిచే ఇవ్వబడిన మానవ శరీరముమనే రమ్యమైన రహస్యమునకు విరోధముగా జరిగే ఉల్లంఘనే అపవిత్రత" (George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible [Philadelphia: Westminster Press, 1981], 83). నేటికాలములో దేవుని నివాసస్థలముగా Knight యొక్క ఆలోచన సరియైనదే అయినప్పటికీ (1 కొరింథీ. 6:19),

ఈ వచనములో మాట్లాడబడిన "నివాసస్థలము" అనేది వాస్తవికమైన ప్రత్యక్షగుడారముగానే చెప్పుకొనవచ్చు. [9]Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 261-62. [10]Wenham, 222-23.

[11]"అపవిత్రములు"గా ముద్రింపబడిన వాటిని Richard N. Boyce "బొబ్బలు"గా చెప్పి, వాటిని 13 మరియు 14 అధ్యాయములలో చర్చించినట్లుగా శరీరముపై వచ్చే బొబ్బలతో పోల్చాడు. విస్ఫోటములు అన్నీ కూడా, అంటే మంచివియు మరియు సంతానోత్పత్తికి దోహదపడే విస్ఫోటములన్నిటి విషయములో "ఆరాధనలోనికి తిరిగి ప్రవేశించే ముందు మనవంతు కొంచెము దాని నిమిత్తము పని చేయవలసి ఉంటుంది" అని చెప్పాడు. (Richard N. Boyce, *Leviticus and Numbers*, Westminster Bible Companion [Louisville: Westminster John Knox Press, 2008], 51.) [12]ఈ భావము KJV అనువాదములోని 1 పేతురు 2:9 నుండి సంగ్రహించబడింది, అక్కడ క్రైస్తవులను వివరించుటకు ప్రయోగించబడింది. [13]ఈ సాధ్యములు మరియు ఇతర సాధ్యమగు విషయాలు John E. Hartley, "Holy and Holiness, Clean and Unclean," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 426-29 అనే పుస్తకములో చర్చించబడినవి. [14]క్రీస్తు వచ్చినప్పుడు, పాత నియమమును ఆయన నెరవేర్చాడు (మత్తయి 5:17; కొలస్సీ. 2:14). పది ఆజ్ఞలలో దరిదాపు అన్నీ కూడా క్రొత్త నిబంధనలో ఇవ్వబడినవి, కావున క్రొత్త నిబంధనలో మనము నిలిచి ఉండాలి. [15]ఆహార నియమములను నేటికాలములో విధిగా ఉంచడము యొక్క తప్పిదమును ఇతర క్రొత్తనిబంధన వాక్యములు చూపుతున్నాయి (1 కొరింథీ. 8:8; కొలస్సీ. 2:16-23; 1 తిమోతి 4:1-6 చూడండి).